

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 23 నవంబర్ 2025 15 పేజీలు

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి


## మహిళల సంక్షేమం
# రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- రుద్రంగిలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన విప్
- నూతన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన విప్


**సూర్య రుద్రంగి**

తెలంగాణ రాష్ట్ర చేపట్టిన ప్రభుత్వం మహిళా ఉన్నతి .. తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభిం చగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఇటీవల నిర్మాణం పూర్తి చేసుకున్న అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించి చిన్నారులకు దుస్తులను అంద జేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహి ళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముం దుకు సాగుతున్నారని (మిగతా 2లో)









### కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడిగా
# మేడిపల్లి సత్యం

- పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా వైద్యుల అంజన్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కొత్త అధ్యక్షుడిగా మేడిపల్లి సత్యం నియమితులయ్యారు.శనివారం ఏఐసీసీ ప్రకటించింది. ప్రస్తుతం ఆయన చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అలాగే కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా వైద్యుల అంజన్ కుమార్ నియమితులయ్యారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా
# సంగీతం శ్రీనివాస్



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులపై కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సంగీతం శ్రీనివాస్ నియామాకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 30 జిల్లాలకు అధ్యక్షులు నియమిస్తూ పిసిసి ప్రకటన వెలువరించింది. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సంగీతం శ్రీనివాస్‌కు పలువురు అభినందనలు తెలియజేశారు.

## సిరిసిల్ల కార్మికుల నైపుణ్యం
# మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక



- సిరిసిల్ల నియోజకవర్గ మహిళలకు జిల్లా కేంద్రంలో మహిళా ఉన్నతి
- హాజరైన ఇన్చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి

**సూర్య రాజన్న సిరిసిల్ల** 2లో

## డిసిసి అధ్యక్షునిగా
# గాజెంగి నందయ్య



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాజంగి నందయ్యను నియమిస్తూ ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కె సి వేణుగోపాల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిధిలోని 30 జిల్లాల కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ కాంగ్రెస్ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల్లో జగిత్యాలకు గాజంగి నందయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నియమాకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఏ ఐ సీ సీ ప్రధాన కార్యదర్శి అధికారికంగా విడుదల చేసిన ఒక ప్రకటన లో వెల్లడించారు. కాగా ప్రస్తుతం బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షునిగా ఉన్న నందయ్య జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామ సర్పంచ్ గా కూడా పని చేశారు. కాగా నందయ్య మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడు కావడం విశేషం




# మహిళల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిం దన్నారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో 1 లక్ష 45 వేల మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపి ణీ చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘా లలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. పేదలకు అనేక సంక్షేమ పథ కాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సు ల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని వివరించారు. ఉచిత బస్సు సౌకర్యం ద్వారా సుమారు ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణాలు జరిగాయన్నారు. గత ప్రభుత్వం కేవలం ఎన్నికల్లో లబ్ధి కోసమే రుద్రంగి మండల కేంద్రంలో తాతమ్మ గుడి వద్ద డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం కోసం భూమి పూజ చేశారని కానీ గ్రామంలో ఒక్క ఇళ్లు కూడా కట్టలేదని అన్నారు. కానీ ప్రజా ప్రభుత్వ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు సుమారు రుద్రంగిలో 243 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు చేయ డం జరిగింద న్నారు. వారికి దశలవారీగా 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరుగు తుందన్నారు. అడుగు జాగా లేని ఇల్లు లేని పేదలకు అడుగు స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.రుద్రంగి బిడ్డగా వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. నియోజ కవర్గంలో పాటు రుద్రంగి మండలాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, తహసిల్దార్ పుష్పలత, ఎంపీడీవో నటరాజన్, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత - మనోహర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, తర్రే లింగం, మాడిశెట్టి అభిలాష్, పల్లి గంగాధర్, సూర యాదయ్య, ధర్నా మల్లేశం, దయ్యాల శ్రీనివాస్, ఎర్ర మరణించి తో పాటు కార్యకర్తలు, నాయకులు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల కార్మికుల నైపుణ్యం- మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులు తమ కష్టం, నైపుణ్యంతో తయారు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని మహిళలకు జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో మహిళా ఉన్నతి, తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తున్నామని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఆర్థిక ప్రగతితో రాష్ట్ర అభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో పథకాలకు రూపకల్పన చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. చీరలు మన సంస్కృతి, ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమే కాకుండా సిరిసిల్లలో 130 మ్యాక్స్ సొసైటీలు, 6000 మంది కార్మికులకు ఉపాధి లభించిందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలకు పెద్దపీట వేస్తోందన్నారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన చీరలకంటే నాణ్యమైన చీరలు రాష్ట్రంలోని మహిళలకు అందించడంతోపాటు సిరిసిల్లలోని నేత కార్మికులకు నిరంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని వెల్లడించారు నేత కార్మికులకు పెట్టిన బకాయిలను కూడా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు.అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూపారెడ్డి, విజయ, సాబేర బేగం, రాణి, వైస్ చైర్మెన్ రాములు నాయక్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్యం.

## - రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

## - పోలీస్ అధికారులకు, కుటుంబ సభ్యులకు ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమించే పోలీ సులు తమ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సూచించారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు శరత్ మాక్సీ విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించి సిబ్బందితో పాటు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సేవలందించే పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని,పోలీసులు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించగలరన్నారు.ఆరోగ్య పరిరక్షణ కోసం పోలీసులు ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించాలన్నారు.విధి నిర్వహణకు అంకితమైన పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈశిబిరాలను పోలీసులు,వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో నేత్ర వైద్యుల బృందం పాల్గొని కంటి ఆరోగ్య పరిశీలన,దృష్టి సమస్యల నిర్ధారణ,అవసరమైన మందులు,సూచనలు అందించారు.రోజువారీ ఒత్తిడి,ఫీల్డ్ పనులు,రాత్రి పూట డ్యూటీ కారణంగా కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇలాంటి శిబిరాలు పోలీస్ సిబ్బందికి ఎంతో ఉపయుక్తమని,వైద్యులు పేర్కొన్నారు.ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శరత్ మ్యాక్సీ విజన్ యాజమాన్యంతో



పాటు ఇందులో పాల్గొన్న వైద్య నిపుణులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు మొగిలి,శ్రీనివాస్ ,రవి,నాగేశ్వరరావు, మధుకర్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్,యాదగిరి, ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం పొదుపు చేయమంటే....

# అధికారులు వృథా చేస్తున్నారు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పొదుపు ఆవశ్యకత గురించి పలు సూచనలు చేస్తూ అవగాహన కల్పిస్తుంటే మరోవైపు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది మాత్రం విచ్చలవిడిగా విద్యుత్ వృధా చేస్తూ ప్రభుత్వ ప్రచారాన్ని నిరుగారుస్తున్నారు. పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయం విద్యుత్ వృధాకు చిరునామాగా మారింది. ఒకవైపు కార్యాలయానికి సంబంధించిన విద్యుత్ బిల్లు లక్షల రూపాయల్లో పెండింగ్ లో ఉండగా మరోవైపు బాధ్యత కలిగిన అధికారులు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కార్యాలయ ఆవరణలో పట్టపగలే విద్యుత్ లైట్లు వెలుగుతూ దర్శనమిస్తున్నాయి.ఇప్పటికే ఉన్న బకాయిలను చెల్లించడంలో విఫలమైన అధికారులు, కనీసం వృధాను అరికట్టడంలోనూ శ్రద్ధ చూపడం లేదు.ప్రభుత్వం పొదుపు చేయమంటే అధికారులు వృధా చేస్తున్నారు అంటూ తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# హుజురాబాద్ మండల సర్పంచుల రిజర్వేషన్లు

**సూర్య, హుజూరాబాద్**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా హుజురాబాద్ మండలంలోని 20 గ్రామాల సర్పంచుల రిజర్వేషన్ల వివరాలను అధికారులు ప్రకటించారు. మొత్తం 20 గ్రామాలలో ఎస్సీలకు నాలుగు, బిసిలకు 6, జనరల్ కు 10 గ్రామాలు కేటాయించారు. ఎస్సీలకు కేటాయించిన గ్రామాలు అంబేద్కర్ నగర్, చెల్పూర్(మహిళా), కనుకుల గిద్ద(మహిళా), సింగాపూర్, బిసిలకు కేటాయించిన గ్రామాలు బొత్తలపల్లి, ధర్మరాజు పల్లి (మహిళా), జూపాక(మహిళా), కందుగుల, పెద్ద పాపయ్యపల్లి, పోతిరెడ్డి పేట (మహిళా), జనరల్ కు కేటాయించిన గ్రామాలు చిన్న పాపయ్యపల్లి, కాట్రపల్లి(మహిళా), మాందాడి పల్లి(మహిళా), రాజపల్లి, రాంపూర్ (మహిళా), రంగాపూర్ (మహిళా), శాలపల్లి - ఇందిరానగర్, సిర్సపల్లి, తుమ్మన పల్లి (మహిళా), వెంకట్రావుపల్లి గ్రామాలు ఉన్నాయి.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

## - మండల వ్యవసాయ అధికారి సందీప్

**సూర్య కోనరావుపేట**

రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని వ్యవసాయ అధికారి సందీప్ అన్నారు. రబీ సీజన్ సాగు పై వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం నిజామాబాద్ రైతు వేదికలో శనివారం డీలర్లకు, రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. అలాగే లైసెన్సులను రెన్యూవల్ చేసుకోవాలని, ప్రతి షాపులో విత్తనాల ధరలు, స్టాక్కు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పకుండా రశీదు తీసుకోవాలని తెలిపారు. రైతులు లైసెన్స్ పొందిన దుకాణాల నుండే విత్తనాలను కొనుగోలు చేయాలని విత్తన రకం, సంబంధిత బిల్లును తీసుకొని బిల్లులను పంటకాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎఈఓ పద్మ, డీలర్లు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
ఆదివారం 23 నవంబర్ 2025


# ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత

**- సిరిసిల్ల చేనేతలకు ఉపాధి - మహిళలకు ఆత్మ గౌరవం**

**- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య,ఇల్లంతకుంట**

కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల్లో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి పథకంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి దొరుకుతుందని, మహిళల ఆత్మ గౌరవానికి తోడ్పడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. శనివారం ఇల్లంతకుంట రైతు వేదికలో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎస్‌హెచ్‌జీల నుంచి రుణాలు మంజూరు చేస్తుందని వెల్లడించారు. మహిళల ఆర్థిక ప్రగతికి కోట్లాది రూపాయల లోన్లు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు



తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. ఎస్‌హెచ్‌జీల్లో ప్రస్తుతం 18-59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన



వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, రూ.రెండు లక్షల వరకు రుణ బీమా, రూ.10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చైతన్య, వైస్ ఛైర్మన్ ప్రసాద్, డీఆర్డీఓ శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి, డీసీఓ రామకృష్ణ, తహసీల్దార్ ఫరూక్, ఎంపీడీఓ శశికళ, ఏపీఎం లత మంగేశ్వరి, అధికారులు సిబ్బంది, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి, నియోకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,మహిళలు పాల్గొన్నారు.

# కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ...

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**సూర్య బోయినపల్లి**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ను ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులు పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో 6వ, 9వ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులందరూ చదువుపై శ్రద్ధపెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**- పీ.హెచ్.సీ తనిఖీ**

బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని, నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.



# కేటీఆర్‌పై కుట్రలను సహించం

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఈ ఫార్ములా రేస్ వ్యవహారంలో ఎలాంటి అవినీతి జరగకపోయినా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టడానికే కాంగ్రెస్, బిజెపి కలిసి కుట్రలు పన్నుతున్నాయని కంచర్ల రవి గౌడ్ ఆరోపించారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కేటీఆర్ ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తున్నారని దానిని జీర్ణించుకోలేక వారిపై కక్ష సాధింపు ధోరణిలో



భాగంగా ఈ ఫార్ములా రేస్ ముందుకు తీసుకొచ్చారని ఆరోపించారు. హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నెంబర్ వన్ నగరంగా నిలబెట్టాలనే లక్ష్యంతో కేటీఆర్ తీసుకువచ్చిన ఈ రేసును కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా మలచుకోవడమే లక్ష్యమని రవి గౌడ్ పేర్కొన్నారు. కేటీఆర్ ను ఇబ్బంది పెడితే తెలంగాణ యువత, విద్యా ర్థులు ఊరుకోరని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్,అనిల్,శ్రీనివాస్, సాయి, వెంకటేశం, శ్రీకాంత్, మహేష్, అరవింద్, రాము, ప్రతాప్ పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకోవాలి

**- హమాలీల కొరత లేకుండా చూసుకోవాలి**

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**- గంభీరావుపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ**

**సూర్య గంభీరావుపేట**



కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లర్లు ఎప్పటికప్పుడు తీసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. గంభీరావుపేట మండలంలోని సముద్రలింగాపూర్, గజసింగవరం, గోరంటాల, గంభీరావుపేట, లింగన్నపేట, ముస్తఫానగర్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తనిఖీ చేశారు. ధాన్యం కుప్పలు, తేమ శాతం తదితర అంశాలు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి ఉన్నారు.

# మార్కెట్ యార్డులో ఆధునిక వసతులు

**- 55 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య బోయినపల్లి**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కవర్ షెడ్ల నిర్మాణం రైతు ఎద్దుల బండి విగ్రహాల నిర్మాణం కోసం శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రైతులకు ఆధునిక వసతులతో మార్కెట్ యార్డులో పనులు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధర, సన్నబియ్యానికి బోనస్, రైతుబంధు పథకాలు అమలు చేస్తూ రైతులను రాజులను చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయినీ ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్లు సురేందర్ రెడ్డి, దుర్గారెడ్డి, తాసిల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీవో జయశీల,ఏపీఓ ప్రణీత, ఎంపీఓ శ్రీధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాబు,రమేష్,సతీష్,శేఖర్ రెడ్డి,వెంకటేష్, అజయ్,ప్రదీప్, మహేష్,నాయకులు కొడగాని వెంకటేష్, సంభ లక్ష్మి రాజం, ఏనుగుల కనకయ్య, నాగుల వంశీ,ఏమి రెడ్డి సురేందర్ రెడ్డి,జోగు రవీందర్, జంగం అంజయ్య, రామిడి శ్రీనివాస్, ఉయ్యాల శ్రీనివాస్,కొమ్మనబోయిన సువిన్ యాదవ్,జంగ సత్యం,నల్ల మోహన్, బోయిని పరుశురాం,బొజ్జ మహేందర్, పొత్తూరి మహేందర్, మెరుపుల జలంధర్, బోయిని లచ్చయ్య ఉన్నారు.

# ఈ నెల 30న సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలి

**- పెద్ద లింగాపూర్‌లో 4వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ**

**సూర్య,ఇల్లంతకుంట**



ఈ నెల 30న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సిఐటియు నాల్గవ మహాసభలను విజయవంతం చేయాలని హామాలి జిల్లా ఇల్లంఅధ్యక్షులు సావనపల్లి రాములు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో సిఐటియు 4వ మహా సభల పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు. హామాలి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని, అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులంతా తరలిరావాలంటూ విధానం నినాదాలు చేశారు. విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుల బాబు, ఎర్రబాబు, యాదగిరి,నాగరాజు, చంద్రం, శ్రీనివాస్, భూమేష్, బట్టి సురేష్,బట్టు నరేష్, ఉదయ్, ఇల్లందుల శేఖర్, రమేష్ తదితరులు వున్నారు.

# శీతాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## - జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

శీతాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కే ప్రమోద్ కుమార్ అన్నారు. శనివారం ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అర్చనతో కలిసి శీతాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూల్ వేవ్ అనేది శీతాకాలంలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే అకస్మాత్తుగా, తీవ్రంగా పడిపోవడం వల్ల ఏర్పడే తీవ్రమైన చల్లని వాతావరణ పరిస్థితి ఉంటుందన్నారు. ఇది ముఖ్యంగా ఉదయం రాత్రి వేళల్లో మరింత ప్రభావాన్ని చూపుతుంది అన్నారు. కూల్ వేవ్ కారణంగా శరీర ఉష్ణోగ్రత తగ్గిపోవడం, ఫ్రాస్ట్‌బైట్, హైపోథర్మియా వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఇందులో అత్యంత సున్నిత వర్గాలు అంటే చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులు, రోడ్డు మీద పనిచేసే కార్మికులు, హోంలెస్ వ్యక్తులు శారీరక నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు. దీనితో పాటు ఆరోగ్య సిబ్బంది, ఫీల్డ్ స్టాఫ్, ఆంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలనీ తెలిపారు.ఎందుకంటే వీరు గ్రామాల్లో, ఫీల్డ్‌లో ప్రజల మధ్య పనిచేసే అవసరం ఉంటుంది.



పాఠశాలలకు వెళ్లే పిల్లలు కూడా అత్యంత సున్నిత వర్గంలో భాగమే, ఎందు కంటే ఉదయం చలిలో ప్రయా ణం చేయడం వల్ల జలుబు, దగ్గు, జ్వరాలు, శ్వాసకోశ సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందనీ అందుకే తగిన జాగ్రత్తలు తీసుకోవా లని తెలిపారు.

**- సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**
చలికాలంలో ఫీల్డ్‌లో పనిచేసేటప్పుడు పూర్తిగా వేడి బట్టలు, మఫ్లర్ క్యాప్, చేతి తొడుగులు ధరించాలి. ఉదయం తక్కువ ఉష్ణోగ్రతల్లో గృహాల సందర్శనలు తగ్గించాలి. వృద్ధులు, పిల్లలు ఉన్న ఇళ్లలో కూల్ వేవ్ ప్రమాదాలను వివరించాలని, వారికి వేడి బట్టలు, దుప్పట్లు, వేడి నీరు వాడేలా ప్రోత్సహించాలని సూచించాలి.

**- సాధారణ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**
ఉదయం, రాత్రి సమయంలో బాగా వేడి బట్టలు ధరించడం, ఇంట్లో వేడి వాతావరణం ఉంచడం, పిల్లలు వృద్ధులను చలిలో బయటకు తీసుకెళ్లడాన్ని తగ్గించడం చాలా ముఖ్యం. వేడి నీరు తాగడం, వేడిగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం, చలి నుంచి రక్షణ కలిగించే షూలు, సాక్సులు, స్వెట్టర్లు ధరించడం అవసరం. హార్బన్ స్టవ్‌లు లేదా కోయిలా చిమ్నీలను గది మూసివేసి ఉపయోగించరాదుశ్వాస సమస్యలు లేదా విషపూరిత వాయువుల ప్రమాదం ఉంటుంది.

**- పాఠశాల పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**
స్కూల్‌కు వెళ్లే సమయంలో స్వెటర్లు, మఫ్లర్లు, చేతి తొడుగులు తప్పనిసరిగా ధరించాలి. ఎక్కువ చలిలో అసెంబ్లీని బయట నిర్వహించడం తగ్గించడం మంచిది. టీచర్లు, స్కూల్ నిర్వాహకులు విద్యార్థులకు చలి నుండి రక్షణపై అవగాహన కల్పించాలి. పిల్లలు ఎక్కువసేపు చలిలో ఉండకూడదు, వారికి వేడి నీరు అందించేలా పాఠశాలలు చర్యలు తీసుకోవాలి.మొత్తంగా, కూల్ వేవ్ అనేది నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరమైన వాతావరణ పరిస్థితి. అందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.డి కో-ఆర్డినేటర్లు మురళీధర్, శ్యామ్, ఆరోగ్య విద్యా బోధకులు కటకం భూమేశ్వర్, తరాల శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**

వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గంబీర్ పూర్‌లో శనివారం ఐలమ్మ విగ్రహావిష్కరణ చేసిన అనంతరం మాట్లాడారు. పేదల పక్షాన నిలబడి నిజాం ప్రభువులను ఎదిరించి రైతాంగ పోరాటం చేసి చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. బడుగు బలహీనవర్గాలు ఏకం కావాలని,ఇందిరమ్మ రాజ్యంలో అసమానతలను తొలగించడానికి రాహుల్ గాంధీ జోడో యాత్ర చేసి కులగణన చేసి ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లను పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని ఈ సందర్భంగా తెలిపారు. నియోజక వర్గ అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల్లో ఉంటూ పాటు పడుతున్నట్టు



తెలిపారు. గంబీర్ పూర్ మురికి కాలువ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కథలా పూర్,భీమారం, మేడిపల్లి మండలాల వరప్రదాయని సూరమ్మ ప్రాజెక్టు కు నిధులు తేవడంతో పాటు రైతులకు నష్టపరిహారం కోసం రూ.44.50 లక్షలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వొప్పించి తెచ్చినట్టు తెలిపారు.శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ.15కోట్లు మంజూరు తేవడానికి కంకణం కట్టుకున్ననని అన్నారు.అనంతరం తాన్డియాలలో 40 కళ్యాణ లక్ష్మి, శాది ముబారక్ విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి అధ్యక్షుడు పూండ్ర నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పి సి సి కార్యవర్గ సభ్యుడు అంజయ్య, వెగ్యారపు శ్రీహరి, క ల్లెడ గంగాధర్,జవ్వాజి చౌదరి, పిడుగు తిరుపతి రెడ్డి,జవ్వాజి రవి,గోపీడి ధనంజయ రెడ్డి,పులి హరి ప్రసాద్, అల్లకొండ లింగం గౌడ్, ప%శీ%జాల సత్యనారాయణ గౌడ్,అంబటి రాధ కృష్ణ, వర్దినేని లింగారావ్, కారపు గంగాధర్, గడ్డం చిన్నారెడ్డి, పోతు శేఖర్, చాకలి సంఘ సభ్యులు తదితరులు అన్నారు.

# అంతర్ రాష్ట్ర సైబర్ నిందితుని అరెస్ట్

## - వివరాలు వెల్లడించిన డిఎస్పీ రఘుచందర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వివిధ రాష్ట్రాల్లో సైబర్ నేరాలకు పాల్పడ్డ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కాకినాడకు చెందిన డానియల్ కెవిన్ ఎడ్విన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు డిఎస్పి రఘు చందర్ తెలిపారు. శనివారం జగిత్యాల రూరల్ సిఐ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సారంగాపూర్ మండలం పెంబట్లకు చెందిన అనుమండ్ల నవీన్‌కు నింది తుడు దుబాయిలో ఉద్యోగం ఇప్పిస్తానని వీసా కోసం విడతలవారీగా రూ 8,40,000 వసూలు చేశాడు. అయినా ఎలాంటి ఉద్యోగం రాకపోవడంతో మోసపోయానని గుర్తించి సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితున్ని అరెస్ట్ చేసినట్టు డిఎస్పీ వివరించారు. నిందితుని వద్ద నుండి సైబర్ నేరాలకు ఉపయోగిం చిన మొబైల్ ఫోన్లు, క్రెడిట్, డెబిట్ కార్డులు స్వాదీనం చేసుకున్నారు. నిందితునిపై ఆంధ్ర ప్రదేశ్, కేరళ, కర్ణాటక, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాలలో ఐదుగురిని ఇలాగే మోసం చేసినట్టు డిఎస్పీ చెప్పారు. అంతర్ రాష్ట్ర సైబర్ నేరస్తున్ని చాకచక్యంగా వ్యవహరించి పట్టుకోవడంలో కృషి చేసిన సారంగా పూర్ ఎస్ఐ గీత, బీర్పూర్ ఎస్ఐ రాజు, ఆర్ఎస్ఐ కృష్ణ, కానిస్టేబుల్‌లు విజయ్, మహేష్ లను ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.




# టిడిఆర్ అమలు చేయాలని...

## సీఎం సలహాదారుని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా స్థలాలు కోల్పోతున్న వారికి టిడిఆర్ అమలు చేసి హక్కులు కల్పించాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. శనివారం హైదరాబాదులోని నరేందర్ రెడ్డి కార్యాలయంలో కలిసి జగిత్యాల పట్టణ అభివృద్ధి విషయంలో వినతి పత్రాన్ని అందజేశారు.యావర్ రోడ్డు విస్తరణ కోసం 284 మంది స్థలాలు కోల్పోయే అవకాశం ఉన్నందున నష్ట పరిహారం కింద ట్రాన్స్ఫర్ ఆఫ్ డెవలప్ మెంట్ రైట్స్ కింద 2023లో గత ప్రభుత్వంలో జీవో రావడం జరిగింది అని అప్పుడు టిడిఆర్‌కు తక్కువ విలువ అవగాహన లోపం వల్ల ఆగిపోయింది అని సీఎం సలహాదారుకు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో హైదరాబాద్‌లో రియల్ వ్యాపారం కొంత పుంజుకుంటున్నందున టిడిఆర్‌కు డిమాండ్ ఉంది అని స్థలం కోల్పోయిన వారికి హెచ్ఎండిఎ పరిధిలోకి తీసుకునే విధంగా జీవో రావడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి దృష్టికి,ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లాలని కోరడం జరిగింది అని వారి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

# ఒగ్గు కళాకారుల ప్రదర్శన...

**సూర్య, గొల్లపల్లి**



కరీంనగర్ జిల్లా స్థాయి యువ జన సాంస్కృతిక పోటీలో మన SRR-GOVT BA విద్యార్థులు DR.BR అంబేద్కర్ స్టేడియంలో జానపదంలో భాగమైన (ఒగ్గు కథ): (నక్కా శివరాం & బృందం) నక్క శివరాం,నక్క నగేష్, సంపతి రాకేష్,జుర్రు రాజు కుమార్, జుర్రు రాము చరణ్, DR.BR. అంబేద్కర్ జీవిత కాలం గురించి ప్రదర్శన చేయడం జరిగింది. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒగ్గు కళాకారుల అభినందించి ఇందుకు గాను జిల్లాస్థాయి పోటీలో రాష్ట్ర స్థాయి పోటీలకు మొదటి భాగములో ఎంపిక చేయడం జరిగింది. త్వరలో రాష్ట్ర స్థాయి పోటీలకి వెళ్లుతునందున రాష్ట స్థాయిలో కూడా పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని కోరడం జరిగింది.

# జిల్లా అదనపు ఎస్పీగా శేషాద్రిని రెడ్డి

**సూర్య జగిత్యాల**




జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీగా శేషాద్రిని రెడ్డి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కనును అందజేశారు.

# రైస్ మిల్ పై చర్యలు తీసుకోవాలని కమిసినర్‌కు ఫిర్యాదు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని 10వ వార్డు మార్కెట్ వాడలో ఉన్న రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు కాలనీ వాసులు శనివారం వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైస్ మిల్లులో వడ్లు బియ్యంగా మార్చడంలో వచ్చే సన్నపు ధూళి వలన పెద్దలు,చిన్నారులు తరచూ అనారోగ్యాలకు గురవుతున్నామని,ఆస్పత్రులకు వెళ్ళినప్పుడల్లా వేలకు వేలు ఖర్చుల పాలవుతున్నామని అన్నారు.కాలనీ వాసులు మరణానికి చేరువ కాకముందే రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని,ఇళ్లకు దూరంగా రైస్ మిల్లును తరలించాలని వినతిపత్రంలో కోరామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అంతడ్పుల రాజయ్య, సుంకే గంగారాజం,అగ్గిమల్ల హన్మాండ్లు,సుంకె రాజేందర్,నిగ స్వామి,దొనకంటి రాజేందర్,ఆశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 23 నవంబర్ 2025 5


# పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు - రూ. 42లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా అన్నారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లిలో శనివారం రూ. 42లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే విజయరమణా రావు మహిళా సంఘం భవనం, సిసి రోడ్లు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పట్టాలను పంపిణీ చేసి ఇండ్ల నిర్మాణాలకు ముగ్గు పోసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ ముందుకు



సాగిస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పని చేస్తానని చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తాను బలపరిచిన అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డి ఈ పరమాచారి ఎంపీఓ శరత్ బాబు, హౌజింగ్ ఏఈ రెహమాన్ , పంచాయితీ కార్యదర్శి సురేందర్ రావు మాజీ సర్పంచ్ సత్యం, షుకూర్ , చెరుకు విద్యాసాగర్ రెడ్డి, ఎలబోతారం శంకర్, ముదిరాజుల గ్రామ అధ్యక్షుడు కలవేన రాజయ్య, కలవేన సంపత్ బాలసాని లెనిన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎంచర్ల తిరుమలేశ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దెబ్బెట అనిల్, పెర్క సంతోష్, కనుకుంట్ల సత్తయ్య , పేర్క స్వామి, జోగు రాజయ్య, కెక్కర్ల సతీష్ టీంకు, బైరి సతీష్, ఈరవెన రాజేందర్, మెట్టు సతీష్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పొరుగుసేవల ఉద్యోగులు ఇఎస్ఐ సదుపాయాలను సద్వినియోగం చేసుకోండి

**-ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

పొరుగుసేవల ఉద్యోగులు ఇఎస్ఐ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. శనివారం జి.ఎం కార్యాలయం నందు పొరుగుసేవల (కాంట్రాక్టు) ఉద్యోగుల కోసం ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీమ్ (ఇ.ఎస్.ఐ) క్రింద కాంట్రాక్టు ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు సదుపాయాలపై సంబధిత కాంట్రాక్టర్ల కు అవగాహన సదస్సును నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు క్రింద పని చేయు పౌర నిర్వహణ, మరమ్మత్తు పనులు, హౌస్ కీపింగ్, భద్రత, రవాణా, తోటల పెంపకం, నర్సరీలు వంటి ఉద్యోగాలను పొరుగుసేవల క్రింద పనిచేసే వారిని దృష్టిలో పెట్టుకొని ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీమ్ ద్వారా సహాయ, సహకారాలు అందజేయుట, విధి విధానంపై సంబధిత కాంట్రాక్టర్ల లకు ఈ అవగాహన సదస్సును నిర్వహించడం




జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఇఎస్ఐ స్కీం బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి పొరుగుసేవల క్రింద పని చేయు చేయు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఇఎస్ఐ స్కీం ద్వారా వైద్య చికిత్సను అందించాలని గతంలో కాంట్రాక్టర్ల ఉద్యోగుల సంఘాలు నుండి వచ్చిన ప్రతిపాదనలను దృష్టిలో పెట్టుకొని ఇఎస్ఐ పోర్టల్‌లో కాంట్రాక్టర్, వారి ఉద్యోగుల నమోదుపై అందించే ప్రయోజనాల దృష్ట్యా అవసరమైన చర్యలు తీసుకోవడానికి కాంపిటేటివ్ అథారిటీ ఆమోదం తెలిపింది. ఉద్యోగుల రాష్ట్ర భీమా పథకం సామాజిక బీమా రాష్ట్ర భీమా చట్టం, 1948 లో నిర్వచించిన విధంగా 'ఉద్యోగులను' అనారోగ్యం, ప్రసూతి, ఉద్యోగుల గాయాలు అకాల మరణం మొదలగు వంటి వాటి నుండి బీమా చేయబడిన వ్యక్తులకు, వారి కుటుంబాలకు వైద్య సంరక్షణ అందించడానికి రూపొందించబడినదని తెలిపారు. కాంటాక్ట్ లో పనిచేసే ఉద్యోగులు నెలవారీ జీతం రూ.21,000/- కంటే తక్కువ, ఉద్యోగులతో పాటు వారిపై ఆధార పడిన వారికి వర్తించే తక్కువ ఆదాయ వర్గ ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు, ఇతర అనారోగ్య ప్రయోజనాలను విస్తరించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ల ను స్థాపించిందని, ఉద్యోగి వైద్య ఖర్చుల భారం పడకుండా ఉండేందుకు ఇది ఉపయోగపడుతుందని, కాంట్రాక్టర్లు ఇట్టి విషయాలపై అవగాహన పెంచుకుని కాంట్రాక్టు ఉద్యోగులకు తెలియజేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ శ్రీహర్ష, వివిధ గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన

**సూర్య- సుల్తానాబాద్**



మండలంలోని గర్రెపల్లి ప్రభుత్వ పాఠశాలలో శనివారం సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. అశోక్ కుమా ర్ చేత పురోహితులు పుసాల నాగరాజు శర్మ మంత్రోచ్చారణల మధ్య పాఠశాల ప్రాంగణం లోని విఘ్నేశ్వర మండపంలో సరస్వతీ దేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపిసి గౌతమి, ఉపాధ్యాయులు, జయప్రద, ఆరుణ, వెంకటేశ్వర్లు, రవిప్రసాద్, విద్యావాలంటీర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌ల అమలును ఉపసంహరించుకోవాలి

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని బస్టాండ్ కూడలి వద్ద లేబర్ కోడ్ ల ప్రతులను దగ్ధం చేశారు. అనంతరం రవీందర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లేపల్లి అశోక్, ఎండి ఖాజా లు మాట్లాడుతూ ఈ కోడ్‌లు అమలైతే కార్మికుల హక్కులు తీవ్రంగా దెబ్బతటాయని అన్నారు. 29 పాత కార్మిక చట్టాలను రద్దుచేసి రూపొందించిన వేతనాలు, సామాజిక భద్రత, పారిశ్రామిక సంబంధాలు, వృత్తిపరమైన భద్రత వంటి ఈ నాలుగు కోడ్ లు పూర్తిగా కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే రూపొందించబడ్డాయని వారు ఆరోపించారు. ఈ కోడ్ లు కార్మికులు సమ్మె చేసే హక్కులు హరిస్తాయని, కార్మికుల ఉద్యోగ భద్రతకు తీవ్రమైన ముప్పు అని అన్నారు.

## వైద్య శిబిరం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. టీబి ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్లు వైద్య పరీక్షలతో పాటు 112 మందికి ఎక్స్రే పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ టీబీ వ్యాధి లక్షణాలను, నియంత్రణ పంపించవలసిన విధానాలను వివరించారు. టీబి వచ్చినవారు మందులు వాడే విధానం గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మహేందర్, సత్యనారాయణ రావు, హెచ్ ఈ ఓ శ్రీనివాస్ వినీత్, పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం సరోజన, ఎస్ టి ఎస్ శ్రీనివాస్, ప్రకాష్, ఆశాలు సరోజన, భూలక్ష్మి, శారద మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన ఆర్ఎంపి వైద్యులు కుమార్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండల కేంద్రమైన కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన శీలం లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారూ. కాగా స్థానిక ఆర్ఎంపి వైద్యులు కుమార్ శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను తెలుసుకున్నారు.లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఆర్ఎంపి వైద్యులు ఉప్పుల కుమార్ 25 కిలోల బియ్యం అందజేశారు. ఇదే కాకుండా గ్రామంలోని నిరుపేదలకు ఉచిత వైద్యం అందిస్తూ తనకు తోచిన సహాయం చేస్తు అందరి మన్నలు పొందుతున్నారు .ఈ కార్యక్రమం లో చెంచు కులస్తులు పాల్గొన్నారు.

## ఏరియాను సందర్శించిన డైరెక్టర్ తిరుమలరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ మందమర్రి ఏరియాను డైరెక్టర్ (ఈఅండ్ఎం) ఎం.తిరుమలరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ నలజాల రాధాకృష్ణ వారికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా తో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు, ఈ సందర్భంగా జి.ఎం కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జి.ఎం కార్యాలయంలో సమావేశం అనంతరం కే.కే ఓ.సి పి. ఓ.బి ప్లాంట్ ను, పిఓబి స్టోరేజ్ యార్డ్ ను సందర్శించి అక్కడి పని విధానాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు, అనంతరం మోడల్ స్కూల్ వద్ద గల 28 మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు. పవర్ ప్లాంట్ యొక్క పూర్తి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విధినిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పని విధానాన్ని మెరుగుపరుచుకోవడం గురించి తగు సూచనలు సలహాలను సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జి.లలితేంద్రప్రసాద్, కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఏరియా ఇంజనీర్ (ఈ&ఎం) బాలాజీ భగవతి జా, ఎస్ టిపిపి ఏజిఎం ఎస్.శ్రీనివాస్, కేకే ఓసి మేనేజర్ రామరాజు, డివైఎస్ఈ (ఈ&ఎం) నరేష్, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



# కరీంనగర్ జిల్లాలో జాగృతిని బలోపేతం చేస్తాం

## - ప్రజా సమస్యల పరిష్కారానికి జాగృతి పనిచేస్తుంది
## - జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్



సూర్య, కరీంనగర్

కరీంనగర్ జిల్లాలో జాగృతి మండలాల వారిగా కమిటీల ఎన్నికలను త్వరలోనే పూర్తి చెయ్యాలని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.అన్ని వర్గాల ను కలుపుకొని జాగృతి కమిటీలు ఎన్నుకోవాలని వారు అన్నారు. కరీంనగర్‌లో జాగృతి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కర్యలయం లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపే తానికి త్వరలోనే జిల్లాలో అన్ని మండల కమిటీ లు పూర్తిచేయాలని ఆయా కమిటీల ఎన్నికల కోసం అన్ని మండలాలకు ఇంచార్జ్‌లను నియ మించడం జరిగిందని వారు అన్నారు.మండల ఇంచార్జ్ లు ఉన్న నాయకులు రేపటి నుండి వారికి కేటాయించిన మండలాలకు వెళ్ళి అయా మండలాల్లో ఉన్న జాగృతి పాత, కొత్త నాయ కులను కలుపుకొని మండలాల మరియు గ్రామా ల వారీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజలు పడుతున్న దీర్ఘకాలిక ఇబ్బందులను సమస్యలు తెలుసుకుని జిల్లా జాగృతికి నివే దించాలని వారు అన్నారు. గ్రామాలలో ఉన్న తెలంగాణ ఉద్యమకా రులను, కుల సంఘాల నాయకులను, స్వచ్ఛంద సంస్థలలో పనిచేసే నాయకులను, సమాజ హితం కోసం ఆలోచించే మేధావులను, మహి ళలను, విద్యార్థులను, యువ కులను కలిసి వారి ఆలోచనలను, సూచనలు, సలహాలను తీసుకుని జాగృతి బలోపేతానికి కృషి చెయ్యాలని వారు అన్నారు. మండలంలో ఉన్నటు వంటి సమస్యల పరిష్కారం కోసం పనిచేసి మంచి కమిటీల ఎన్నుకునే బాధ్యతలు కూడ ఇప్పుడు మండల ఇంచార్జ్‌లపైన ఉంటుందని వారు అన్నారు. జాగృతి మండల ఇంచార్జ్ వివ రాలు వరుసగా చొప్పదండి -రంగరవేణి లక్ష్మణ్, చిగురుమామి డి- మేకల తిరుపతి,తిమ్మాపూర్.గుండేటి తిరుపతి, యాకూబ్,మానకొండూర్- కొత్తూరు రఘు, హుస్సేన్, వంగలవిరాచారి, రామ డుగు- అంకం శివరాణి,సంగీతారెడ్డి, గంగాధర- శ్రీరా ముల రమేష్, గర్వకుర్తి విద్యా సాగర్,గన్నేరువరం - గాలిపెల్లి రత్నాకర్, దుర్శేట్టి లక్ష్మణ్,హుజూరా బాద్ - బుడిగె పర్వారం గౌడ్,జమ్మికుంట- పెండ్యాల మహేష్, శంకర పట్నం -చంటి శ్రీనివాస్,సైదాపూర్-రాజ్ కుమార్, సురేందర్ రెడ్డి,ఇల్లందకుంట -ఎండి సల్మా, పోతల రూప, బండ అశోక్,వీణవంక- కుతాడి శ్రీనివాస్, కరీంనగర్ అపర్ణ, రోజా రెడ్డి, నౌశీన్,కొత్తపల్లి - ఎంపి రాజీ, పుసాల పవన్ తదితరులను మండల ఇంచార్జ్‌లుగా వేయడం జరిగింది.

## జాతీయస్థాయి సి.బి.ఎస్.ఇ సైన్స్ ఛాలెంజ్‌లో పారమిత హెరిటేజ్ విద్యార్థి ప్రతిభ


సూర్య, కరీంనగర్



సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకం డరీ ఎడ్యుకేషన్ (సి.బి. ఎస్.ఇ) బోర్డు ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి "సైన్స్ ఛాలెంజ్-2025" పోటీ లలో భారతదేశ వ్యాప్తంగా 23,000కు పైగా పాఠశాలల నుండి 1,50, 000 మంది విద్యార్థులు పాల్గొనగా,ఈ పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి అన్నాడి ఆశ్రిత్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయిలో 4వ ర్యాంకు సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు.సి.బి.ఎస్.ఇ బోర్డు సైన్స్ ఛాలెం జ్-2025లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో పాఠశాలకు గుర్తింపు తీసుకువచ్చిన ఆశ్రిత్‌ను మరియు ఈ ఘనత సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ. ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం పట్ల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనూకర్ రావు,వినోదరావు, వి.యు.యం ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## యూనిటీ మార్చ్‌కు కరీంనగర్ జిల్లా నుంచి నరెడ్ల ప్రవీణ్ రెడ్డి ఎంపిక

సూర్య, కరీంనగర్



ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయం తి సందర్భంగా భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న యూనిటీ మార్చ్ కు ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిన్నపాపయ్యపల్లె గ్రామానికి చెందిన యువ నాయకుడు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి ఎంపికయ్యారు. నవంబర్ 23 నుంచి 30 వరకు జరిగే ఈ పాదయాత్ర హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుంచి ప్రారంభమై నాగపూర్, ఇండోర్ మీదుగా గుజరాత్‌లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద ముగియనుంది.దేశ ఐక్యత కోసం సర్దార్ పటేల్ చేసిన సేవలు దేశానికి మార్గదర్శకమని ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ముగింపు కార్య క్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరవుతారని చెప్పారు. తన ఎంపికపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బడి బయట ఉన్న పిల్లలకై సర్వే

సూర్య, హుజూరాబాద్



హుజూరాబాద్ పట్టణం లోని పలు వీధుల్లో శనివారం బడి బయట ఉన్న పిల్లల సర్వేను విద్యాశాఖ ఆధ్వర్యంలో సిఆర్పీలు చేపట్టారు. పలు వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లో ఉండే పిల్లల వివరాలను సేకరించారు. ప్రభుత్వం సూచనల మేరకు ఈనెల 20 నుండి 30 వరకు సర్వే నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు సర్వే వివరాలను ఎంఈఓ ద్వారా విద్యాశాఖకు సిఆర్పీలు తెలియజేస్తున్నారు. పాఠశాల వయ స్సు ఉండే పిల్లలు ఎవరిని ఇంట్లో చదువుకు దూరం చేయరాదని, చదువు కోవడం వల్ల వారి భవిష్యత్తు బాగుంటుందని సిఆర్పీలు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు రంగు దామోదర చారి, గూండా రాజిరెడ్డి, రవి బాబు, అమరేందర్, సుధామన్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే సత్యంకు వినతి

### - బస్సు సౌకర్యం కల్పిస్తానని ఎమ్మెల్యే సత్యం హామీ

సూర్య, రామడుగు



రామడుగు మండలం కొక్కెరకుంట మోతె గోలి రామయ్య పల్లి గ్రామా ల నుండి రామడుగు మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలకు వెళ్లే విద్యార్థుల కోసం బస్సు సౌక ర్యం కల్పించాలని గ్రామస్తులు శనివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రెండు మూడు రోజులలో మోడల్ పాఠశాల వరకు బస్సు సౌకర్యం కల్పిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల స్వామి బండారి భవన్ లక్ష్మీ రాజ్యం రవి గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ జర్నలిస్ట్ మృతి

### - విరాళాలతో గ్రామస్తులు అంత్యక్రియలు

సూర్య, చొప్పదండి



ఒక మాజీ జర్నలిస్ట్ అనారోగ్యంతో మృతి చెంద గా గ్రామస్తులు అందరు కలిసి విరాళాలు సేకరిం చి అంత్యక్రియలు నిర్వహించిన విషాద ఘటన చొప్పదండి మండలంలో జరిగింది.చొప్పదండి మండలం కాట్నపెల్లి గ్రామానికి చెందిన బండారి శంకర్ (52) 1999లో ఒక ప్రముఖ పత్రికలో రిపోర్టర్గా పని చేశారు. అనంతరం కొంత కాలం అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. అయితే వారిది నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియలు సైతం నిర్వహించుకోలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో గ్రామస్తులు ముందుకు వచ్చి విరాళాలు వేసుకొని శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ ఘటన చొప్పదం డి మండలంలో తీవ్ర విషాదం నింపింది. కాగా మాజీ ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్ మాట్లాడుతూ నిజాయితీ గల జర్నలిస్ట్ గా సేవలందించిన శంకర్ కుటుంబాన్ని దాతలు, రాజకీయ నేతలు ముందుకు వచ్చి ఆదుకో వాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థి కేంద్రీకృత విద్యాబోధన జరగాలి

### - జిల్లా విద్యాధికారి ఆర్. మొండయ్య

సూర్య, చొప్పదండి



కరీంనగర్ జిల్లా విద్యా ధికారి ఆర్. మండ య్య శుక్రవారం ఆర్న కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయు లను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థి కేంద్రీకృత విద్యాబోధన జరగాలంటే టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వాడుతూ నూతన బోధనా విధా నాలను, ఒకే పాఠ్యాంశంలో వివిధ రకాల అభ్యసన ప్రక్రియలను ఉపయో గించాలని సూచించారు.టి.ఎల్.ఎం.లను ఉపయోగిస్తూ విద్యలో వెనుకబడ న విద్యార్థులకు రెమెడియల్ తరగతులు నిర్వహించి విద్యార్థుల మూర్తిమ త్వానికి కృషి చేయాలని కోరారు.తరగతి గదికి వెళ్లి ఉపాధ్యాయుల బోధన ను, పాఠశాల పరిసరాలను, క్లబ్ నిర్వహణ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కే.అశోక్ రెడ్డి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పైడిపల్లి లక్ష్మణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ప్రణవ్

సూర్య, వీణవంక



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ప్రతి మహి ళ సగౌరవంగా జీవించా లనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ప్రతి మహిళకు నాణ్యమైన ఇందిరమ్మ చీరల పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టారు. దీనిలో భాగంగా శనివారం వీణవంక మండలంలోని పోతిరెడ్డి పల్లి గ్రామంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంటేనే ప్రజా సంక్షేమం కోసం ఆలోచన చేసి ప్రతి పనిలో నాణ్యతను చూపించి ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, పంజాల అనూష సతీష్ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, బిక్షపతి, మధుకర్, రవీందర్, చేపూరి రాజు, నల్లగొని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేటి నుండి ఓపెన్ అంబేద్కర్ యూనివర్సిటీ డిగ్రీ తరగతులు

సూర్య,హుజురాబాద్.

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థులకు తరగతులు ఈనెల 23వ తేదీ ఆదివారము నుండి ప్రారంభం అవుతున్నాయని హుజూరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.ఇందిరా దేవి, అధ్యయన కేంద్ర కోఆర్డినేటర్ కె.మలా రెడ్డిలు తెలిపారు.దూరవిద్య విధానములో డిగ్రీ ప్రథమ ద్వితీయ, తృతీయ సంవత్సరాలలో ప్రవేశం పొందిన విద్యార్థులు ప్రతి ఆదివారము జరిగే కౌన్సిలింగ్ తరగతులకు హాజరు కావాలని వారు సూచించారు.

## గుత్తేదార్ల సంఘంలో కీలక భూమిక ఆగయ్య

### - మాజీ సంయుక్త కార్యదర్శి కొత్త అనిల్ కుమార్

సూర్య, కరీంనగర్



కరీంనగర్ గుత్తేదార్లకు పెద్ద దిక్కుగా ఉండి ఎంతో కాలంగా పోరాడి ఇటీవల ఆకస్మికంగా మరణించిన సీనియర్ గుత్తేదారు కల్యాడపు ఆగయ్య సంస్మరణ సమావేశంలో పలువురు గుత్తేదార్లు ఆగయ్య సేవలను గుర్తు చేసుకున్నారు. నగరపాలక సంస్థ కాంట్రాక్టర్ల సంఘం కన్వీనర్ దుర్గ మహేందర్ సమన్వయంలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో గుత్తే దారు కొత్త అనిల్ కుమార్ మాట్లాడుతూ "గత మూడు దశాబ్దాలుగా ఆగయ్య ఎన్నో విశిష్టమైన సేవలు చేశారు. ఏ పాలక వర్గమైనా,అధికారులు ఎవరైనా సరే కాంట్రాక్టర్లకు ఇబ్బందులు కలిగినప్పుడు వారిని సునాయసం గా ఎదురించిన దీశాలి ఆగయ్య అని నిబద్ధతతో 40 ఏళ్లుగా ఒకే పార్టీలో కొనసాగిన నిబద్ధతతో నిలబడిన నాయకుడు ఆగయ్య. వారికున్న పరిచయా లను పోరాట పటిమను గుత్తేదార్ల సంఘానికి ఎంతగానో అందించి కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించారని. వారు లేకపోవడంతో గుత్తేదార్లు ఒక బలమైన గళాన్ని కోల్పోయారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుత్తేదా రులు గొల్లపల్లి శ్రీనివాస్,బొమ్మరాతి రామచంద్రం, తిరుమణిరాజేశం, చిందం మోహన్, సయ్యద్ అహ్మద్, బొమ్మరాతి సాయి కృష్ణచిందం శ్రీని వాస్, వజీర్, ఒర్సు రమేష్‌లు పాల్గొన్నారు.

## ఇందిర మహిళా శక్తిలో భాగంగా చీరల పంపిణీ

సూర్య, ఇల్లందకుంట

ఇల్లందకుంట మండల కేంద్రంతోపాటు గ్రామాలలో మహిళా ఉన్నతి తెలం గాణ ప్రగతి పేరిట ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ దాసరి రాజమల్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, విపిఓ లు హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సిసి గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**- ఆడబిడ్డలకు కాంగ్రెస్ సర్కారు అండ - గంగాధరలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ**

**- చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం**

**సూర్య, గంగాధర**

మహిళల సంక్షేమ కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ఆడబిడ్డల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం మధురానగర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో శనివారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు మహిళలకు చీరలను అందజేశారు. మండలంలోని గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు రూ. 31లక్షల 3వేల 596 రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులు, 34 మంది లబ్ధిదారులకు 8లక్షల 57వేల 5వందల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలే కేంద్రంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. మహిళలకు నాణ్యమైన చీరల పంపిణీ వారి ఆత్మ గౌరవానికి తోడ్పాటున అందిస్తుందని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి ఆడపడుచుకు ఇందిరా మహిళా శక్తి చీరను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి ఆర్డర్లు ఇవ్వడం ద్వారా చేనేత కార్మికులకు చేతినిండా ఉపాధి దొరికిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన నాణ్యమైన చీరలను చూసి ఆడపడుచులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమల్ల మనోహర్,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, బూరుగు గంగన్న,రేండ్ల రాజిరెడ్డి,గుజ్జుల బాపురెడ్డి,మంత్రి మహేందర్, గరిగంటి కరుణాకర్,బొంగని సాయన్న,పౌల్, వంగల శ్రీనివాస్,ముద్దం నగేష్, కనకట్ల తిరుపతి,అట్ల శేఖర్,,దోమకొండ మహేష్,దీకొండ మధు,జీతేందర్,కదారి కుమారస్వామి,బీర్ల ఆనంద్,పొత్తూరి ప్రభాకర్,మ్యాక వినోద్, కోలాపురి లక్ష్మణ్,పెద్దోళ్ల రాజేశం,గడ్డం అంజయ్య, గంగాధర ప్రవీణ్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళల సాధికారతకే కాంగ్రెస్ ప్రథమ ప్రాధాన్యం

**- మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**సూర్య, శంకరపట్నం**

మహిళల అభివృద్ధి, సాధికారతనే రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్కార్ ముఖ్య లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగుతోందని మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వెలుగు మండల సమాఖ్య ప్రాంగణంలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.మహిళల ఆర్థికాభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు వివరించారు. ఇళ్లు లేని మహిళలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, మహిళా సంఘాల ద్వారా రెండు లక్షల రూపాయల రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. గత దశాబ్దంలో బిఆర్ఎస్ పాలనలో ఇవ్వని వడ్డీలేని రుణాలను, కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతల్లో మంజూరు చేసిందని వివరించారు. డబుల్ బెడ్‌రూమ్ పేరుతో నిరుపేదలు మోసపోయారని, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా వారి కలను నెరవేరుస్తున్నామని విమర్శించారు. తరువాత సిఎంఆర్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. మూడొంతుల విడతలో 25 మందికి రూ. 6.99 లక్షల సహాయం మంజూరైనట్లు తెలిపారు. మండలంలోని 36 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు కూడా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి పవన్ కుమార్, ఎంపిడివో కృష్ణప్రసాద్, తహశీల్దార్ సురేఖ, పిడి శ్రీధర్, పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గోపగోని బసవయ్య గౌడ్, కోరెం శ్రీనివాస్ రెడ్డి, నాంపెల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## తనుగుల మానేరు చెక్ డ్యామ్ కూల్చివేత...

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని తనుగుల మానేరు చెక్ డ్యామ్ కూల్చివేత ఘటనపై స్థానికులు, రైతులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఈ నిర్మాణంపై దాడి చేసి కూల్చి వేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ చర్య కేవలం సాధారణ విధ్వంసం కాదని దీని వెనుక కుట్ర కోణం దాగి ఉందని, అది కూడా బలమైన ఇసుక మాఫియా పనేనని స్థానిక రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. తనుగుల వాగులో కొన్ని రోజులుగా జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాల కోసమే ఈ అమానుష చర్యకు పాల్పడి ఉంటారని స్థానిక ప్రజల్లో బలమైన చర్చ నడుస్తోంది. ఈ చెక్ డ్యామ్ ఉండటం వలన నీటి నిల్వ కారణంగా ఇసుక తవ్వకాలకు అడ్డంకి ఏర్పడుతోంది. ఈ అడ్డంకిని తొలగించుకునేందుకే కోట్ల రూపాయల వ్యాపారం చేసే ఇసుక మాఫియా ముఠా ఈ కుట్రపూరిత చర్యకు పాల్పడి ఉంటుందని రైతులు గొంతెత్తి చెబుతున్నారు. వేల ఎకరాల పంట పొలాలకు నీరందే కీలకమైన వనరును కూల్చివేయడం వెనుక రైతాంగాన్ని నిస్సత్తువకు గురిచేసే కుట్ర కూడా దాగి ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ఈ ప్రజా ఆస్తిని కూల్చివేసేందుకు ఆ మాఫియాకు ఇంత ధైర్యం ఎక్కడిది...? స్థానిక రాజకీయ నాయకులు, అధికారుల అండదండలు లేకుండా ఇంత పెద్ద కుట్రకు పాల్పడటం సాధ్యమేనా...? రైతుల ప్రయోజనాలను కాలరాసి కేవలం డబ్బు కోసమే పనిచేసే ఈ మాఫియాపై ప్రభుత్వం ఎందుకు ఉక్కుపాదం మోపడం లేదు...? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనిపై సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు తక్షణమే విచారణ జరిపించాలని, ఈ కుట్రపూరిత కూల్చివేత వెనుక ఉన్న అసలు దోషులను వారిని నడిపిస్తున్న ఇసుక మాఫియా వ్యాపారులను గుర్తించి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు. ఈ చెక్ డ్యామ్ ను యుద్ధ ప్రాతిపదికన పునర్నిర్మించాలని కూడా వారు డిమాండ్ చేస్తున్నారు.

## మహిళలకు చీరలను పంపిణీ చేసిన ప్రణవ్

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల పరిధిలోని గడ్డివానిపల్లి గ్రామంలో ఇందిరా గాంధీ జన్మదినం సందర్భంగా మహిళలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా చీరల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. వాటి నాణ్యతపై చర్చించిన ప్రణవ్ గతానికంటే భిన్నంగా ఈ సారి చీరలు నాణ్యతతో ఇస్తున్నామని మహిళలకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుస్తున్నామని అన్ని వర్గాలకు సమన్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని అన్నారు.

## వార్డు మెంబర్ల ప్రక్రియ షురూ...

**- వీణవంకలో ఎంపిడివో ఆధ్వర్యంలో లక్కీడ్రా**

**సూర్య, వీణవంక**



వీణవంక మండల పరిషత్ కార్యాలయంలో వార్డు మెంబర్ల కేటాయింపు ప్రక్రియ ప్రారంభమైంది. ఎంపిడివో శ్రీధర్ ఆధ్వర్యంలో మండల ప్రజా ప్రతినిధుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, కర్ర భగవాన్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, సాహెబ్ హుస్సేన్, మార్కెట్ డైరెక్టర్ సునీల్, గ్రామ శాఖ అధ్యక్షులు (టిఆర్ఎస్) తాళ్లపల్లి మహేష్, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**సూర్య, కరీంనగర్**



స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న కె. సాయి విగ్నేష్, ఖాజా అజీన్ ఖాద్రి, పణవి రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు.ఇటీవల కరీంనగర్ పట్టణంలోని దన్గర్ వాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరీంనగర్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి జూనియర్స్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్సిప్ పోటీలలో పారమిత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న కె.సాయి విగ్నేష్, ఖాజా అజీన్ ఖాద్రి, ప్రణవి బాల బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి నవంబర్ 22,23,24 రోజులలో హన్మకొండ పట్టణంలో తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 11వ రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్సిప్ పోటీలలో పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి జూనియర్స్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్సిప్ పోటీలలో పాల్గొనే విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు అర్జున్‌లు అభినందించారు.

## గొర్రెల పెంపకం దారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య, కరీంనగర్**



గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం కరీంనగర్ జిల్లా యూనియన్ నూతన కమిటీ చైర్మన్ భాష వేణి మల్లేష్ యాదవ్, సభ్యులు శనివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కమిటీకి అభినందనలు తెలిపిన రాజేందర్ రావు, గొర్రెల పెంపకం దారులకు వెన్నుదన్నుగా నిలిచి సంఘాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలని సూచించారు.సంఘానికి ప్రభుత్వం నుంచి పథకాలు, నిధులు సమృద్ధిగా అందేలా మంత్రి వాకటి శ్రీహరి తో ప్రత్యేకంగా మాట్లాడతానని హామీ ఇచ్చారు. పెంపకం దారుల సమస్యలను సంఘం కలిసికట్టుగా పరిష్కరించాలని, పరిధి దాటి ఉన్న సమస్యలను తమకు తెలియజేస్తే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లేష్ యాదవ్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## పంచ పరివర్తన్‌తో సమాజంలో చైతన్యం

**- ఆర్ఎస్ఎస్ గృహ సంపర్క్ అభియాన్ ప్రారంభం**

**సూర్య, కరీంనగర్**



ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రారంభించిన గృహ సంపర్క్ అభియాన్‌లో భాగంగా కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీపీ నిరంజనాచారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి పాల్గొన్నారు. పట్టణంలోని దేవాలయాల్లో పూజలు నిర్వహించిన తరువాత స్వయంసేవకులు గడప గడపకు వెళ్లి 'పంచ పరివర్తన్' అంశాలైన సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన్, పర్యావరణ పరిరక్షణ, సంస్కృతి-సాంప్రదాయాలు, పౌర నియమాలు ప్రజలకు వివరించారు.సమాజంలో మార్పు, చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం లక్ష్యమని, గత 100 ఏళ్లుగా సామాజిక సంఘటన కోసం ఆర్ఎస్ఎస్ చేస్తున్న కృషికి సమాజం సహకరిస్తే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని వారు పేర్కొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో శనివారం "ఇందిరా మహిళా శక్తి" స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యురాళ్లకు చీరలను పంపిణీ చేశారు.

## నేడు శ్రీ అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య,

# నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, శిఖరధ్వజ ప్రతిష్ఠా ....

### - శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామిచే యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్( ఎల్ ఎం డి) గ్రామంలో ఆదివారం రోజున శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్టాపన వేడుక కార్యక్రమాన్ని ఘనంగా , అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవాలయ నిర్వాహ కులు ఏర్పాట్లు చేశారు. దేవాలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా , పూలు , విద్యుత్ అలంకరణలతో ముస్తాబు చేశారు. ఆదివారం శ్రీ అయ్య ప్పస్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, శిఖర ధ్వజ ప్రతిష్ఠా, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరా చార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి ఆధ్వర్యంలో జరగనున్నాయి.శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా శనివారం రోజున ఉదయం 8:30 నుండి స్వస్తివాచనము, స్థాపితా దేవతా పూజలు, నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవత మంత్ర హవనములు, క్షీరాదివాసము, మూల మంత్ర హవనములు సాయంత్రం 4.30గంటల నుండి పంచసూక్త హవనములు , రుద్రహ వనము, ప్రధాన దేవత మంత్ర హవనములు, మహాస్నపనము, ధ్యానాది వాస, శయ్యాదివాస, పుష్పాదివాస, ఫలాదివాసములు, షోడశ కళ్యాన్యాసములు, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగముల కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు అల్పాహార, అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. వేద మూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని , గురు స్వామి కావేటి పరమేశ్వర స్వామిల మార్గ నిర్దేశంలో, పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో ,సమస్త హిందూ బంధువులు, అయ్యప్ప భక్తులు సకుటుంబ సమేతంగా హాజరై శ్రీ అయ్యప్ప స్వామివారి దివ్యకృప, ఆశీస్సులు పొంది, ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలను విజయవంతం చేయాల్సిందిగా దేవాలయ కమిటీ నిర్వాహకులు ఈ సందర్భంగా కోరారు.













## అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం-

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ -

**సూర్య బోయినపల్లి..**



బోయినపల్లి రైతు వేదికలో లిమహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతిలి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహిం చగా, ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు.సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతో పాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డులు ఇస్తున్నామనిసన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎక్కడైతే మహిళలు సంతోషంగా ఉంటారో ... ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఆ దిశగా ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ ఆకాంక్షించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్లేష్ యాదవ్, వైస్ ఛైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు సురేందర్ రెడ్డి, దుర్గారెడ్డి, డీఆర్డీఓ శేషాద్రి, తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ జయశీల, ఏపీఎం జయసుధ, నాయకులు వన్నెల రమణారెడ్డి ,భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేత

- లంచం అడిగితే ఫోన్ చేయండి: ఎమ్మెల్యే డా.సంజయ్

**సూర్య మల్లాపూర్**

మండలంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు 33మందికి ప్రొసీడింగ్స్ ని మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఇందిరమ్మ ఇల్లు పొందిన లబ్ధిదారులు త్వరగా గ్రౌండింగ్ చేసుకొని, వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని విడతలుగా డబ్బులు అందుతాయని అన్నారు. ఈ క్రమంలో ఎవరికీ ఒక్క పైసా కూడా లంచం ఇవ్వకూడదన్నారు. సంబంధిత అధికారులైనా, నాయకులైనా లంచం అడిగితే నేరుగా తనకు ఫోన్ కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అలాంటి ఘటనలపై ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ కదుర్క నర్సయ్య, కాటిపెల్లి ఆదిరెడ్డి, మల్లాపూర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు లింగ స్వామి గౌడ్, దేవ మల్లయ్య, బిట్ల నరేష్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్, కోంపల్లి రాజు, దనవేని శేఖర్, మ్యాకల సతిష్, చెదలు రాజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తూతూ మంత్రంగా ఫెర్టిలైజర్ షాపుల తనిఖీలు

### - పురుగుమందు బదులు గడ్డి మందు ఇచ్చిన వైనం - కానరాని స్టాక్ బోర్డులు

### - ధరలపై నియంత్రణ ఏది?

**సూర్య, ఇల్లందకుంట**

మండల వ్యాప్తంగా ఉన్న ఫెర్టిలైజర్ షాపులను అధికారులు నామమాత్రపు తనిఖీలతో సరి పెట్టడం వలన రైతులు నష్టాల బారిన పడాల్సి వస్తుంది. ఏ షాపులోనూ స్టాక్ వివరాలతో కూడిన బోర్డులు కానరావడం లేదని, భూమికి హాని కలుగజేసే క్రిమిసంహారక మందుల తనిఖీల విషయంలో అశ్రద్ధ వహిస్తున్నారని, అలాగే ఏ మందులు వాడితే భూసారం తగ్గి భూమి విషతుల్యం అవుతుందో అలాంటి మందులపై రైతులకు పూర్తి అవగాహన కలిగించే విధంగా చర్యలు చేపట్టడంలో వ్యవసాయ శాఖ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. మండలంలోని రాచపల్లి గ్రామంలో ఒక రైతుకు పురుగుమందు బదులు గడ్డి మందు ఇచ్చిన ధాన్య లక్ష్మీ ఫెర్టిలైజర్స్ పై ఎంతవరకు చర్యలు చేపట్టారు? అసలు ఈ విషయాన్ని అధికారులు తెలుసుకున్నారా? అధికారుల దృష్టికి వెళ్లకుండానే రైతుతో సెటిల్మెంట్ చేసుకొని విషయాన్ని బయటికి రాకుండా చేశారు. ఇంత జరిగినా అధికారులు చోద్యం చూసినట్టు చూస్తున్నారే తప్ప, అలా గడ్డి మందు ఇచ్చిన ఫెర్టిలైజర్ పై చర్యలు తీసుకొని లైసెన్సును రద్దు చేస్తే, ఏ ఫెర్టిలైజర్ షాప్ లోను అలాంటి సంఘటనలు పునరావృతం కావు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ధరల నియంత్రణ, నాణ్యత ప్రమాణాలపై దృష్టి సారిస్తే ఆరుగాలం కష్టపడే రైతన్న నష్టాల బారిన పడకుండా కాపాడిన వారవుతారు.





# ఇందిరమ్మ చీరల పంపిణీకి సిద్ధం..!

**- కమాన్ పూర్ మండలానికి 6503 చీరలు - రేపటి నుంచి పంపిణీ ప్రక్రియకు శ్రీకారం**

**- ఒక్కొక్కరికి ఒక్క చీర మాత్రమే- చీరలు తీసుకునే ప్రతి మహిళ ఫోటో చిత్రికరణ.. వారి సంతకాల సేకరణ**

**- ప్రత్యేక యాప్ లో ఫోటోలు అప్లోడ్ చేయనున్న సీఏలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే ఇందిరమ్మ చీరలు మండల కేంద్రంలోని "సెర్ఫ్" (ఐకేపీ) కార్యాలయానికి శనివారం చేరుకున్నాయి. కమాన్ పూర్ మండలంలోని 9 గ్రామ పంచాయతీలకు సంబంధించి 6503 మంది మహిళలకు చీరలు సరఫరా చేయడం జరిగింది. ఈ ఇందిరమ్మ చీరలను ఆదివారం నుంచి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో "సెర్ఫ్" ఆధ్వర్యంలో సీఏ లు మహిళలకు పంపిణీ చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిసింది.

**- గ్రామాల్లో ప్రత్యేక మహిళా సంఘాల సమావేశాలు:-**

గ్రామాల్లో సీఏ ల ఆధ్వర్యంలో ప్రత్యేక మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించి.. ఆ సమావేశాలకు వచ్చిన మహిళల ఫోటోలను సెల్ ఫోన్ లో చిత్రీకరణ చేసి.. వారి నుండి ప్రత్యేకంగా రూపొందించిన ప్రత్యేక పత్రంలో వారి గ్రూప్ పేరు.. ఆధార్ కార్డు నెంబర్ తో



పాటు తదితర వారి కుటుంబ వివరాలు నమోదు చేసి సంతకాలు తీసుకున్న అనంతరం సదరు మహిళలకు చీరలు అందించనున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి మహిళకు రెండు చీరలు ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఒక్కొక్క మహిళకు మాత్రం ఒక్క చీర చొప్పున పంపిణీ చేయనున్నట్లు తెలిసింది. మరి మరో చీరను ఎప్పుడు పంపిణీ చేస్తారో.. అన్నది ప్రశ్నార్థకంగా మారింది. మరో విషయం ఏమిటంటే.. ఏడాదికి ఒక్కొక్క మహిళకు రెండు చీరలు పంపిణీ చేయాల్సి ఉండగా.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం గడిచింది. ఈ లెక్కన ఇప్పటి వరకు ప్రతి మహిళకు సంవత్సరానికి రెండు చీరలు చొప్పున నాలుగు చీరలు పంపిణీ చేయాల్సి ఉంది. ఇప్పుడు ఒక్క చీర ఇచ్చి.. మిగతా మూడు చీరలు అందించకపోవడం పై మహిళల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది.

**- కమాన్ పూర్ మండలం ఏ 6503 మంది మహిళలకు చీరలు..!**

కమాన్ పూర్ మండలంలోని 9 గ్రామ పంచాయతీల్లోని మహిళలకు 6503 మందికి ఒక్కొక్క చీర పంపిణీకి రంగం సిద్ధమైంది. ఇందులో కమాన్ పూర్ గ్రామ పంచాయతీకి 2042 చీరలు, జూలపల్లి గ్రామ పంచాయతీకి 1178 చీరలు, పెంచికల్ పేట్ గ్రామ పంచాయతీకి 523 చీరలు, సిద్ధిపల్లె గ్రామ పంచాయతీకి 223 చీరలు, గొల్లపల్లి గ్రామ పంచాయతీకి 185 చీరలు, గుండారం గ్రామ పంచాయతీకి 849 చీరలు, నాగారం గ్రామ పంచాయతీకి 548 చీరలు, పేరపల్లి గ్రామ పంచాయతీకి 314 చీరలు, రొంపికుంట గ్రామ పంచాయతీకి 637 చీరలు చొప్పున మంజూరు అయ్యాయి.

# మోడీ ప్రభుత్వం నాలుగు కార్మిక వ్యతిరేక కోడ్ లను రద్దు చేయాలి

**- ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే అమలు చేయాలని ప్రకటనను, కేంద్ర నియమాలు ఇంకా నోటిపై చేయబడని కోడ్ లను వారం రోజుల్లో అమలు చేయాలని ప్రకటనను భారత కార్మిక సంఘాల సమాఖ్య తీవ్రంగా ఖండిస్తోందన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 8వ కాలనీ సెంటర్ లో లేబర్ కోడ్ ఆర్డర్ కాపీలను ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో తగలబెట్టి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.అశోక్ మాట్లాడుతూ బీహార్ ఎన్నికల పర్యవసరంగా వచ్చిన విజయాన్ని అడ్డుపెట్టుకుని ప్రభుత్వం ఈ ప్రకటన చేసిందని 80 కోట్ల మంది ప్రజలు ఐదు కిలోల ఉచిత రేషన్ పై ఆధారపడడం కొన్ని వేల రూపాయల నగదు బదిలీలకు స్పందించే ప్రజలు దయనీయమైన లేమి వంటి వాస్తవాలను కూడా ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. కార్మిక వ్యతిరేక మార్పులను అత్యధిక మెజారిటీ ట్రేడ్ యూనియన్లు పూర్తిగా



వ్యతిరేకించాయని సంప్రదింపుల కోసం కోడ్ యూనియన్లను చేసిన విజ్ఞప్తులను కేంద్రం పట్టించుకోలేదన్నారు. ఈ కోడ్ లను వ్యతిరేకిస్తున్నందున అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా నిబంధనలు రూపొందించలేదని అయినప్పటికీ ప్రభుత్వం ఈ ప్రకటన చేసిందన్నారు కార్మిక వర్గానికి అనుకూలంగా ఉండే ఏ వాదనను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దేశంలో అత్యధిక శాతం శ్రామిక శక్తి అసంఘటిత రంగంలో ఉందని మరియు దేశంలోని అధిక శాతం ఉద్యోగాలు తాత్కాలికమైనవని, తక్కువ మంది మాత్రమే కనీస వేతనాలు లేదా ఈఎస్ఐ, పీఎఫ్ వంటి ప్రయోజనాలు పొందుతున్నారని అన్నారు. వారికి చట్టపరమైన హోదా ఉంది ఈ కోడ్ ల ప్రకటన ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు ఇప్పటివరకు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కూడా ఉల్లంఘించే వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు యూనియన్ గా ఏర్పడటానికి, పోరాటానికి కష్టపడి సాధించుకున్న హక్కులను ఈ కోడ్ ల దాడి చేశాయని, కార్మికుల పై కార్పొరేట్ దాడికి మరింత ఊతమిస్తాయి అన్నారు. ఉద్యోగాలలో తీసుకోవడం తీసివేయ డం నిరవధిక పని గంటలు ప్రజాస్వామ్య హక్కులపై ఆంక్షలు విధించడం కోసం కార్పొరేట్ లో చాలాకాలంగా ఒత్తిడి చేస్తున్నాయని అన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్ లను రద్దుకై అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టీయూ) నాయకులు కె.రాజేశ్వరి, ఈ. లింగయ్య, అక్కపాక రాయమలు, ఎస్.నాగరాజు, నరేష్, ఆర్.మధునమ్మ, లక్ష్మణ్, రజిత, జి.స్వామి, జి.కొమురమ్మ, పెద్ద లక్ష్మి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణి ప్రారంభం

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో శనివారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ దగ్గర.. ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన తర్వాత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు కోటి మంది మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉచితంగా నాణ్యమైన చేనేత చీరలు పంపిణీ చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సెక్రటరీ గౌర్రె పర్శరాములు,రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరీం,కిష్టంపేట-బండపల్లి మాజీ ఎంపిటిసి మొకనపల్లి దేవరాజు,మాజీ ఉప సర్పంచ్ కొమురయ్య, నాయకులు అంబిరీ ప్రభాకర్, మ్యాదరి లచ్చయ్య,భైరగోని గోపి,పోతుగంటి రఘుపతి, బాణాల లక్ష్మా రెడ్డి, కోమటి రెడ్డి నాగిరెడ్డి,చిగుర్ల లచ్చయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు..

**- కసరత్తు పూర్తి చేసిన అధికారులు..**

**సూర్య రామడుగు**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం రాష్ట్ర ప్రభుత్వం 50% రిజర్వేషన్ మించకుండా జీవో జారీ చేసింది. దీంతో రామడుగు మండల ఎంపీడీవో కార్యాలయంలో రోస్టర్ విధానంలో సర్పంచి స్థానాలకు మండలంలోని అన్ని గ్రామాలకు రిజర్వేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.. ఇక రిజర్వేషన్ల జాబితాను ప్రకటించడమే మిగిలింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బీఆర్ఎస్ అభ్యర్థి పై 25వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందడం కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ అందుకుంది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. డిసెంబర్ రెండో వారంలో ఎన్నికలు జరగనున్నాయి.

## ఘనంగా అభయాంజనేయ స్వామి ప్రతిష్టాపన మహోత్సవం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం పరిధిలోని కనపర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి, నాగదేవత దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా రెండవ రోజున నిత్యపూజ, స్థాపిత హోమములు, దేవతా మహాభిషేకం, ధాన్యాధివాసం, పుష్పాధివాసం వంటి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమం (అన్నదానం) జరిగింది. ?ఈ పూజా కార్యక్రమాలన్ని వేద పండితులు వీణవంక గూడ జగదీశ్వర్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ?ఈ మహోత్సవంలో ఆలయ కమిటి సభ్యులు, హనుమాన్ భక్తులు, మహిళా భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**సూర్య, వీణవంక**



తెలంగాణ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 17,500 చెక్కును లబ్దిదారుడు గిరావేనా తిరుపతికి అందజేయడం జరిగింది. ?ఈ చెక్కును నర్సింగాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగాడి రాజిరెడ్డి గారి చేతుల మీదుగా లబ్దిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ?యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం సురేందర్ రెడ్డి, ?దాసారపు గురువయ్య, ?కోమాల్ రెడ్డి,బందే అలీ, కిషోర్, అజయ్, యువ నాయకులు అనిల్, కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## 24న ధర్నాకు సిద్ధమైన అసిస్టెంట్ హెల్పర్లు

**సూర్య, వేములవాడ**



అసిస్టెంట్ హెల్పర్లు పదోన్నతులకై చేపడుతున్న నిరసన ఐదవ రోజుకు చేరుకుంది. శనివారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో 147 మంది అసిస్టెంట్ హెల్పర్లు పాల్గొన్నారు. పాలకవర్గం నుండి స్పందన రాకపోవడంతో, 24వ తేదీ సోమవారం పెద్ద ఎత్తున ధర్నాకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ హెల్పర్లు ఎర్ర శ్రీనివాస్, పిట్టల మల్లేష్, తీగల అనిల్ కుమార్, గోనె రాజు, సతీష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో ఈసీసీ-డే

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం రొంపికుంట-2 అంగన్వాడి సెంటర్ లో ఈసీసీ-డే కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల గురించి సెక్రటరీ వివరించారు. అంగన్వాడి సెంటర్ లో ఆటపాటల ద్వారా విద్య నేర్పడం, పిల్లలను బరువు తీయడం, ఎత్తు తీయడం గురించి తెలిపారు. గర్భిణీ స్త్రీలు సెంటర్ లోకి వచ్చి ఫుడ్ తీసుకోవడం పిల్లలకు ఆటపాటలను నిర్వహించారు. పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు.



# హుజురాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

## - అభివృద్ధిపై చర్చకు కౌశిక్ రెడ్డి సిద్ధమా..? - వి. ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అందులో భాగంగా హుజురాబాద్ అభివృద్ధి కోసం అనేక నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గతానికంటే భిన్నంగా ఈసారి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టామని, దాంట్లో భాగంగా 18 ఏళ్ళు నిండిన ఆడబిడ్డలందరికి ఇందిరా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరలు పంపిణీ చేస్తున్నామని, వాటిని తీసుకున్న మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినట్టుగా బడ్జెట్ కి అనుగుణంగా నిధులు ఒక్కో రంగానికి కేటాయిస్తున్నామని, దాంట్లో భాగంగానే శు క్రవారం సన్న వడ్లు పండించిన రైతులకి బోనస్ కోసం 200 కోట్ల నిధులు విడుదల చేశామని, ఇది రైతు ప్రభుత్వం అని మరోసారి రుజువైందని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్



సిలిండర్ ధర పై సబ్సిడీ కోసం 60 కోట్ల నిధులు, ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం 220 కోట్ల నిధులు మంజూరు చేశామని మొత్తంగా 480 కోట్ల నిధులు మంజూరు చేశామని అన్నారు.

**- అభివృద్ధిపై చర్చకు కౌశిక్ రెడ్డి సిద్ధమా..?**


హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పై చర్చకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సిద్ధమా అని ప్రణవ్ ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి దిగజారుడు మాటల వల్ల హుజురాబాద్ పరువు పోతుందని, కౌశిక్ రెడ్డి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, నోటికి వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచే క్రమంలో ప్రోటోకాల్ గురించి నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి, సిఎం రేవంత్ రెడ్డి బొమ్మ లేకుండా పంచడం ప్రోటోకాల్ ఎలా అవుతుందని అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయమని, అందుకే ఫోటో పెట్టడానికి కూడా వెనుకడుగు వేస్తున్నాడని అన్నారు. ఆయన పై ఉన్న కేసులు ఎలాంటివో ప్రజలందరికి తెలుసని అన్నారు. కేసుల విచారణ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మేకపోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని, పైకి కేసులంటే భయం లేదు అని చెప్తూనే లోలోపల తెగ హైరానా పడుతున్నారని అన్నారు. బండి సంజయ్, ఈటల రాజేందర్ లు ఒకరిపై ఒకరు తిట్టుకోవడం కాదని, హుజురాబాద్ అభివృద్ధికి సహకరించాలని ప్రణవ్ కోరారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం అని, ప్రజా ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలందరూ సమష్టిగా పని చేసి హుజురాబాద్ నుండి అధిక సర్పంచ్ స్థానాలు గెలిచేలా కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 29 కార్మిక చట్టాల ను రద్దు చేసిన మోడీ సర్కార్

## - కార్పొరేట్లకు ఊడిగం చేసేలా 4 లేబర్ కోడ్స్

**సూర్య, సెంటినరీ కాలనీ**

కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ 29 కార్మిక చట్టాల ను రద్దు చేసి కార్పొరేట్లకు ఊడిగం చేసేలా 4 లేబర్ కోడ్స్ ప్రవేశపెట్టిందని సిఐటియు ఆర్జీ-3 కార్యదర్శి దొమ్మటి కొమురయ్య అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు, ఆందోళనలు, పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు కాలగర్భంలో కలిసిపోయాయని, ఐదేండ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం అప్పటి నుంచి కార్మికుల ఆగ్రహజ్వాలలకు భయపడుతూ వెనకడుగు వేస్తూ వచ్చిందని, బీహార్‌లో ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజారిటీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతమైంద




న్నారు. దీనిలో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెస్తూ శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తక్షణం ఈ కోడ్‌లు అమల్లోకి వస్తాయని ప్రకటించిందని, వేతనాల కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020), సామాజిక భద్రతా కోడ్ (2020), వృత్తిపరమైన భద్రత,ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ (2020)లు ఇక అమల్లోకి వచ్చాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కార్మికులను కట్టుబానిసలుగా చేసే చర్య, యజమానులకు శ్రమదోపిడి చేసుకోవడానికి చట్టబద్ధత కల్పించడం తప్ప వేరే లేదన్నారు. పనిగంటలు పెరుగుతాయని, సమ్మె హక్కు పోతుందని, కార్మిక సంఘాలు నిర్వీర్యం అవుతాయని అన్నారు. ఉద్యోగ భద్రత ఉండదని, కార్మికులకు రక్షణ కవచంగా ఉన్న చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ తెచ్చిన కేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురి కావలసి వస్తుందన్నారు. వెంటనే లేబర్ కోడ్స్ రద్దు చేసి చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, నాయకులు ఏం.వెంకటేశ్వర్లు, ఆసరీ మహేష్, ఎన్.రమణా రెడ్డి, జి.మీనయ్య, ఆర్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట అవశేషాలు కాల్చకండి

## - మండల వ్యవసాయాధికారి యోగిత

**సూర్య - కథలాపూర్**

మండలంలోని గంభీర్ పూర్ గ్రామంలో శనివారం రెట్కతులు మ్యాకల రవికుమార్, ఏనుగుల రాజేశం, కమల్ల రాజేశం పొలంలో వరి కొయ్యలు కాల్చకుండా రోటోవేటర్ సహాయంతో నేలలో దున్నిన ఆదర్శ వ్యవసాయవిధానంను మండల వ్యవసాయాధికారి యోగిత పరీసిలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట అవశేషాల దహనం వలన భూసారం తగ్గుతుందని , భూమిలో ఉండే అన్ని రకాల సూక్ష్మక్రిములు, వానపాములు లాంటి జీవులు దహించబడతాయని, దీనివలన పంటలకు మేలు చేసేటటువంటి సూక్ష్మజీవులు చనిపోతాయని అన్నారు. భూమిలో ఉండే పోషకాలు నిరుపయోగంగా మారుతాయని, పర్యావరణం దెబ్బతింటుందని, పంట అవశేషాలకు నిప్పు పెట్టినప్పుడు చాలా రకాలుగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఎన్నో సారవంతమైన మృత్తిక ఏర్పడాలంటే ఎన్నో వేల సంవత్సరాల సమయం పడుతుందని, ఉష్ణోగ్రతలు ఎక్కువ కావడం వలన వేసిన పంట ఎదుగుదల మీద ప్రభావం చూపెడుతుందని పేర్కొన్నారు.రైతులు పంట అవశేషాలను కాల్చకుండా పంటను రోటోవేటర్ సహాయంతో చిన్న చిన్న ముక్కలుగా విచ్చిన్నం చేసి ఒక తడి నీరుపెట్టి ఎస్ ఎస్ పి కలియ దున్నడం వలన , వ్యర్థ డీకంపోజర్ లాంటివి వినియోగించి కలియదున్నినప్పుడు తొందరగా పంట అవశేషాలు కుళ్ళిపోయి తర్వాత పంటకి



కావలసినటువంటి పోషకాలు అన్ని అందుతాయని అన్నారు .దీని వలన రసాయనిక ఎరువుల వినియోగం చాలావరకు తగ్గించుకోవచ్చని, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని, ప్రతి ఒక రైతు ఇటువంటి రైతులను ఆదర్శం గా తీసుకుని వరి కొయ్యలు కాల్చకుండా, నేల అరోగ్యన్ని కాపాడుతూ ముందు తరాలకు మంచి సారవంతమైన నేలలను అందించాలని కోరారు.

## ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన జంగేటి రాజశేఖర్ ని మైనింగ్ స్టాఫ్ టర్కీ టవల్, పూల మొక్క తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రాజెక్ట్ అధికారి జంగేటి రాజశేఖర్ మాట్లాడుతూ రక్షణ తో కూడుకున్న ఉత్పత్తి సాధించడంలో మైనింగ్ సూపర్వైజర్ల పాత్ర కీలకమని, యంత్రాలు పూర్తి పనిగంటలు పనిచేయడంలో దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ ఆవుల సంపత్ కుమార్, మనీ స్టాఫ్ సోదరులు బత్తుల రమేష్, పెద్దపల్లి రామచందర్, కనకం రాజ్ కుమార్, మహేష్ని వెంకటేశం, శ్రీనివాస్, కుమారస్వామి, సత్యనారాయణ, ఆదాం, వంశీ, తాహెరూ, కొమ్ము రామస్వామి, తదితరులు పాల్గొన్నారు

## నేడు రాయికల్ పట్టణంలో విద్యుత్ అంతరాయం

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణ పరిధిలో 11కెవి పనుల మారమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రాయికల్ పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని రాయికల్ విద్యుత్ శాఖ ఏ.ఈ నవీన్ పత్రిక ప్రకటన లో తెలిపారు.విద్యుత్ వినియోగదారులు, రైతు సోదరులు సహకరించవలసిందిగా ఆయన తెలిపారు.

## రోడ్డు పనులను పరిశీలించిన అధికారులు.

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు నుండి లాలపల్లి వరకు నిర్మించిన బీటీ రోడ్డు పనులను శనివారం పంచాయతీరాజ్ శాఖఅధికారులు పరిశీలించారు. రూ2.40 కోట్ల నిధులతో నిర్మించిన పనుల్లో నాణ్యత లేదని, కాంట్రాక్టర్ నిబంధనలను పాటించకుండా, అధికారుల పర్యవేక్షణ లేకుండా పనులు చేశారని బీ ఆర్ ఎస్ నాయకులు ఈనెల 19న రోడ్డును పరిశీలించి, అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు రోడ్డు పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు, మందం, వెడల్పును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ చక్రవర్తి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో నిబంధనల మేరకు సాంకేతికపరంగా పరిశీలించామన్నారు. పూర్తి వివరాల నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఈ గిరీష్ బాబు, డిప్యూటీఈ ఈ రాజమౌళి, ఏ ఈ పవన్ ఉన్నారు.

## చెకుముకి పరీక్షలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ప్రతిభ

**సూర్య, వేములవాడ**




వేములవాడ అర్బన్ మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పరీక్షలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జే వికాస్, సాత్విక్, శివ మొత్తటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు పి రాజ రత్నం అభినందించారు. ఈ కార్యక్రమంలో కె రవిందర్, సేహెచ్ రాజు, పిడి రమేష్, శైలజ, చందులు పాల్గొన్నారు.

## స్వశక్తి మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్య, వీణవంక**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మహిళల కోసం ఇందిరమ్మ పేరుతో తయారు చేయించిన చీరలను వీణవంక మండల పరిధిలోని 26 గ్రామాలోని 2680 స్వశక్తి మహిళలకు ఐకెపి ఆధ్వర్యంలో శనివారం పంచాయితీ కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది, గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. కాగా వీణవంక మండలంలోని ఎలబాక, ఘన్ముకుల, వల్భాపూర్, వీణవంక మండల కేంద్రంలో మార్కెట్ డైరెక్టర్ లు నల్లగొని సతీష్, మాదాసు సునీల్, శ్రీపతి రెడ్డి, రషీద్ లు పాల్గొన్నారు.

## విజన్ హై స్కూల్‌లో యెల్లో కలర్ వేడుకలు

**సూర్య కొత్తపల్లి**




కరీంనగర్‌లోని విజన్ హై స్కూల్ లో కిడ్స్ విద్యార్థులు ఎల్లో కలర్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు .ఈ సందర్భంగా కిడ్స్ విద్యార్థులు అందరూ యెల్లో కలర్స్ డ్రెస్సులు ధరించి వివిధ రకాల ఎల్లో కలర్ బొమ్మలు మరియు వస్తువులను తీసుకొని వచ్చి వేడుకలు నిర్వహించుకున్నారు. వేడుకలలో విద్యార్థుల యొక్క ఆటపాటలు అందరిని ఎంతగానో అలరించాయి . ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్, డైరెక్టర్ సందవేణి వెంకట్ , ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# అభివృద్ధి పేరిట పొట్టగొట్టే పనులు మానుకోవాలి

**- నిర్వాసితులకు గుర్తించకుండా కూల్చివేతలు, ఆక్రమణలు ప్రజలకు అన్యాయం జరిగితే సహించేదిలేదు**

**- బీఆర్ఎస్ నేత చెల్మెడ లక్ష్మీనరసింహారావు**

**సూర్య, వేములవాడ**

వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి విసరణ పనులలో నిర్వాసితులకు గుర్తించకుండా కూల్చివేతలు, ఆక్రమణలు భయభ్రాంతులకు గురిచేస్తే సహించేదిలేదని వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ట్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహా రావు హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిని ఎవరు అడ్డుకోవడం లేదని, అభివృద్ధిని స్వాగతిస్తున్నప్పటికీ ప్రభుత్వ పనితీరుపైనే ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. రాజన్న ఆలయంలో చేస్తున్న అభివృద్ధి ఇప్పటికీ రహస్యంగా ఉంచడమే కాకుండా కనీసం స్థానిక పట్టణ వాసులకు కూడా వెల్లడించకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఎప్పటిలోగా పూర్తి చేస్తామని చెప్పకుండానే రాజన్న ఆలయాన్ని మూసివేశారని, దీంతో ఇప్పటికే వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వ్యాపారం నడుస్తుందో నడవదో తెలియని పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. అనేక చిరు వ్యాపారులు భయాందోళన మధ్య బ్రతుకుతున్నారని, అభివృద్ధి జరిగితే వ్యాపారం వృద్ధి చెందుతుందన్న ఆశ కూడా లేకుండా ఉందన్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి పేరుతో ఎవరిపై విరుచుకుపడతారని, నిత్యం భయాందోళనవి మధ్య రాజన్న ఆలయ పరిసరాల్లో ఉన్న కుటుం బాలు బిక్కుబిక్కుమంటున్నాయన్నారు. ప్రధాన రహదారిని విస్తరిస్తామని గొప్పలు చెప్పి, చివరికి వారికి కనీస పరిహార విషయంలోనూ న్యాయం చేయకుండానే బలవంతంగా కూల్చివేశారన్నారు. కన్నతల్లికి అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయించినట్టు, ఇచ్చిన పరిహారం మీద కోర్టుకు వెళ్ళమని మాత్రం ఉచిత సలహా ఇచ్చారన్నారు. ఇప్పుడు మళ్లీ పాత ఆంధ్ర బ్యాంక్ రహదారిని ఆలయ విస్తరణ కోసం ఆక్రమిస్తున్నారని, ఈ దక్షిణ ప్రధాన రహదారిలో ఉన్న ఇండ్లు, దుకాణాల యజమానులు ఇప్పటికే గుండె పట్టుకొని కాలం వెళ్లదీస్తున్నారన్నారు. పరిహారం నిర్ణయించకుండా, ఎక్కడి దాకా తీసుకుంటారు నోటీసులు ఇవ్వకుండా, ప్రభుత్వం ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని నిలదీశారు.



# రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**- డ్రంకన్ డ్రైవ్‌లో 24 మందికి జైలు శిక్షలు, 63 మందికి జరిమానాలు**

**- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్**

**సూర్య, వేములవాడ**

ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమ, నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ హెచ్చరించారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, 87 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 24 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు,63 మందికి జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. 20 మందికి ఒక్కొక్కరికి మూడు రోజుల జైలు శిక్ష,5,000 రూపాయలు జరిమానా విధించడం జరిగిందన్నారు. ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష, 3000 రూపాయల జరిమాన పడ్డట్లు తెలిపారు. ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష,3500 రూపాయల జరిమానా వేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇద్దరికి 05 రోజుల జైలు శిక్ష,ఒక్కొక్కరికి 5000 రూపాయల జరిమానా, 61 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమాన వేశారన్నారు.ఇద్దరిలో ఒక్కఒక్కరికి 3500 జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి, వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించినట్లు వెల్లడించారు.ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు.

## ఫోక్స్ చట్టాలపై అవగాహన సదస్సు

**సూర్య సిరిసిల్ల టౌన్**




నషా ముక్త్ భారత్ అభియాన్, మిషన్ పరివర్తన్ డ్రగ్స్,ఫోక్సో చట్టంపై అవగాహనను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీ రాజం, సఖి కో ఆర్డినేటర్ రోజా హాజరై వారు మాట్లాడుతూ ఫోక్సో చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ అమ్మాయిలను లైంగికంగా, మానసికంగా వేధిస్తే వారిపై ఫోక్సో కేసు అమలు చేస్తారని,విద్యార్థులు వాటికి దూరంగా ఉండి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు తెలిపారు.ఒకసారి ఫోక్సో కేసు వచ్చిందంటే మీ జీవితం పాడవుతుందని వారు తెలిపారు.డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ జనార్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండి మంచి విద్యను అభ్యసించాలని ఎవరైనా డ్రగ్స్ అమ్మిన కొన్న వారి వివరాలను తెలియజేస్తే వారిపై కేసు నమోదు అవుతుందని తెలిపిన వారి పేరు గోపియంగా ఉంచుతామని అన్నారు.దేవిక జెండర్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే మంచి మార్గంలో వెళ్లి జీవితాన్ని ఎన్నుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే.విజయ రఘునందన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సామల వివేకానంద అధ్యాపకులు కేదారేశ్వర ఆంజనేయులు,చంద్రమౌళి, రాజయ్య, కనకయ్య, వెంకటేశం,సురేష్, రాజశేఖర్ చంద్రశేఖర్,శ్రీనివాస్,అరుంధతి, సరోజన, విజయ,సుజిత,మమత తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నేత రాపర్తి అఖిల్ తండ్రి పోతిరెడ్డి పల్లి గ్రామ పంచాయతి కారోబార్ రాపర్తి శ్రీనివాస్ గత 15 రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందాడు. తమ నాయకుల ద్వారా సమాచారం అందుకొన్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబులతో పాటు తదితరులు పాల్గొని మృతుని కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, పంజాల అనూష సతీష్ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, బిక్షపతి, మధుకర్, రవీందర్, చేపూరి రాజు, నల్లగొని శ్రీనివాస్ ఉన్నారు.

## కృష్ణవేణి స్కూల్‌లో బాలికలకు ఆరోగ్య అవగాహన

**సూర్య-గోదావరిఖని**




పట్టణంలోని కృష్ణవేణి స్కూల్ విద్యాసంస్థ లలో శనివారం బాలికలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ కె.లక్ష్మీవాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీవాణి మాట్లాడుతూ విద్యార్థినులు ఆరోగ్యం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం, మానసిక శ్రేయస్సుపై దృష్టి సారించాలని సూచించారు. బాలికలుగా ఉన్న సమయంలో తలెత్తేటువంటి అనారోగ్య సమస్యలపై వివరించి, వారిలో ఉన్న భయాందోళనలకు పరిష్కారం చూపించారు. కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు తమ వద్ద చదువుతున్న విద్యార్థినుల ఆరోగ్యం విషయంలో కూడా తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది తెలిపారు.

## కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆటో డ్రైవర్‌లు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేత బొల్లి రామ్మోహన్ మాట్లాడుతూ సిరిసిల్ల ఎమ్మెల్యే,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఆటో డ్రైవర్లకు ఐదు లక్షల ప్రమాద బీమా చేయిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్లకు పూట గడవడమే కష్టంగా ఉందని, ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని తీసుకువచ్చి ఆటో కార్మికుల పొట్ట కొట్టిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని వ్యతిరేకిస్తాలేము కానీ ఆటో కార్మికులకు మీరు ఇస్తానన్న 12 వేల రూపాయలు ఇవ్వలేదని, ఇప్పటివరకు రాష్ట్రంలో 161 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇస్తానన్న 12 వేల రూపాయలు కాకుండా 20వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నులుగొండ శ్రీనివాస్,యోగి,సలీం, రాములు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి జన్మదిన వేడుకలు

**- కెక్ కట్ చేసిన బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేష్**

**సూర్య గంభీరావుపేట**



బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి 50వ జన్మదిన వేడుకలను బీజేపీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.కోడె రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వాల వైఫల్యాల,రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేస్తూ కార్యకర్తలకు అన్నా అంటే నేనున్నానని భరోసానిస్తూ బరోసనీస్తున్న వ్యక్తి అని ఆ శ్రీరామచంద్రుని యొక్క కృపా కటాక్షాలు ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వజిత్ హుస్సేన్ నాయకులు గంట అశోక్ పత్తి స్వామి స్వామి రాజు గౌడ్ నాగరాజు గౌడ్ సత్యనారాయణ మండల ఉపాధ్యక్షులు ఎలేందర్ డాక్టర్ సత్యనారాయణ రాజు దుర్గేష్ స్వామి చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ ఇప్పుడు శ్రీనివాస్ చారి శ్రీనివాస్ మురళి గౌడ్ దేవరాజు సత్యం బాలయ్య రాకేష్ రమేష్ నవీన్ రాజేష్ తిరుపతి స్వామి నారాయణ తిరుపతి పుల్య నాయక్ పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పాడైన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేశారు. అలాగే కొత్త ట్రాన్స్ఫార్మర్ 2. 50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేశారు. వీటిని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మండలంలోని 30 గ్రామాల పరిధిలో విద్యుత్ సమస్య ఎక్కడ ఉన్న సమాచారం ఇవ్వాలని, సత్వరమే పరిష్కారం కృషి చేస్తానని, తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని సెస్ డివిజన్ కార్యాలయంలో ప్రతి బుధవారం వినియోగదారులకు అందుబాటులో ఉంటానని, వినియోగదారులు విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని సంస్థను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వలకొండ వేణుగోపాలరావు, మాజీ వైస్ ఎంపీపీ జంగటి అంజయ్య,సెస్ ఏఈ మధుకర్, రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయిమార్గంలో ప్రయాణిద్దాం

**- సామాజికవేత్త ఎం. శ్రీనివాస్ కుమార్**



**సూర్య రామడుగు**

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జీవన విధానం ప్రపంచానికి ఎంతైనా అవసరం ఉందని ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త ఎం. శ్రీనివాస్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూసత్య సాయి జీవన విధానము ప్రేమ సేవతత్వంతో నిండిందని తెలిపారు. ఆయన జీవితమంతా సమాజ సేవకు అంకితమై విద్య వైద్యం సేవా రంగాలతో పాటు ఆధ్యాత్మిక తత్వానికి అంకితమై విద్యారంగంలో అనేక విద్యా సంస్థలను నెలకొల్పి యూనివర్సిటీని ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యనుఅందించారన్నారు. పుట్టపర్తిలో అంతర్జాతీయ స్థాయిలో ఉచితంగా వైద్య సేవలను అందిస్తూ రోగులకు మెరుగైన సేవలను అందిస్తున్న ఘనత సత్య సాయి బాబాకు దక్కిందన్నారు.ఎందరో విద్యార్థులకు విద్యను అందిస్తూ ప్రయోజకుల్ని చేసి విద్యా వైద్యరంగంలోనే కాకుండా సేవా రంగాల్లో అవసరాల దృష్ట్యా విపత్తుల సమయంలో ప్రజలకు సేవలు అందించిసేవా రంగంలోనే కాకుండా ఆధ్యాత్మికతకు అంకితమై తన జీవితాంతం పాటు పడ్డారు. నీతి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో మంచి నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చి అత్యవసర పరిస్థితులలో తమ సంస్థ ద్వారా కనీస అవసరాలు తీర్చడంలో ప్రముఖ భూమిక పోషించినారు. ప్రపంచ వ్యాప్తంగా 140కి పైగా దేశాలలో లక్షలాది మంది సాయి భక్తులు ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నారని తద్వారా అనేక సేవా కార్యక్రమాల ద్వారా నిరంతరం సమాజంలో సేవను అందిస్తూ సమాజ అవసరాల దృష్ట్యావివిధ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. సత్యసాయి సేవా సంస్థల ద్వారా గ్రామీణ పట్టణ రంగాలలో నేటికి అనేక రకమైనటువంటి సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి.సత్యం శివంసుందరం ద్వారా సామాజిక అవసరాలన్నింటిని తీర్చడంలో సత్య సాయి సేవా సంస్థలుముందుంటున్నాయి. సత్య సాయి బోధనలు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా ప్రపంచ వ్యాప్తంగా అనేక రంగాలలో విద్యా, వైద్యము, సేవా, ఆధ్యాత్మికతతో పాటు విపత్కర సమయాల్లో అనేక రకాలుగా సేవలు అందిస్తున్నాయి. నేటికీ ఆయన సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నవి.సత్యసాయి మార్గము ప్రజలకు ప్రేమ సేవా శాంతి సౌభాగ్యము ప్రతి మానవాళికి సూచించాయని అలాంటి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి.ఈ ప్రపంచానికి ప్రేమ,శాంతి, సేవా మానవతా విలువలు ప్రపంచవ్యాప్తంగా సత్యసాయి విశ్వవిద్యాలల్లో నేర్చుకొని విశ్వవ్యాప్తంగా తమ సేవలను అందిస్తున్నారని తద్వారా సత్యసాయి మార్గాన్ని ప్రపంచవ్యాప్తం చేశారు. తద్వారా ప్రేమ సేవకు హద్దులు లేవని ప్రపంచవ్యాప్తమని నిరూపించబడ్డాయి. క్రమశిక్షణ అలవాట్లు అంకితభావం భక్తి సేవాతత్వం అలవర్చుకొని సత్య సాయి మార్గంలో ప్రతి వ్యక్తి నడవాలని పిలుపునిచ్చారు.మానవసేవయే మాధవసేవగా ప్రతి ఒక్కరు నడవాలని తెలిపారు బాబా చేపట్టిన కార్యక్రమాలు జలసేవ గ్రామీణాభివృద్ధి యువత సాధికారత వంటి కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోయినవి.నేటికీ ఆయన 100వ పుట్టినరోజు సందర్భంగా ఆయనను పూజించుకుంటూ స్మరించుకుంటూ ఆయన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని జీవించాలని ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త శ్రీనివాస్ కుమార్ కోరారు.

## కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

**సూర్య జమ్మికుంట**




సీఐటీయూ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో, ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా, పెట్టుబడుదారులకు కార్పోరేట్ కంపెనీలకు మేలు చేసేందుకు కార్మిక చట్టాలను సవరిస్తున్నదని విమర్శించారు, 29 చట్టాలను సవరించి కార్మికులకు ఉపయోగపడే చట్టంలోని అంశాలను తొలగిస్తూ నాలుగు లేబర్ కోడ్‌ల నోటిఫికేషన్ తీసుకొస్తూ అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని నోటిఫికేషన్ విడుదల చేసిందని, దానిని వెంటనే ఉపసంహరించుకొవాలని, డిమాండ్ చేశారు.2025 జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెలో కోట్లాదిమంది ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారని అయినా కేంద్ర ప్రభుత్వం కొట్లాదిమంది కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా కొద్దిమంది పెట్టుబడుదారుల కోసం చట్టాలను సవరించే అమలు చేస్తుందని ఆరోపించారు. గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో పెట్టి బీహార్ ఎన్నికలు అయిపోగానే కార్మికులపై భారం మోపే విధంగా నోటిఫికేషన్ విడుదల చేసిందని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదిస్తూ గాంధీ చౌరస్తాలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు రానున్న రోజులలో అన్ని సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున దేశం మొత్తం పోరాటాలకు రూపకల్పన జరుగుతుందని దానిలో భాగంగానే ఇప్పటికైనా ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బైరం సమ్మయ్య, బండ సురేష్, ఇల్లందుల సమయ్య పోచయ్య,చేరాలు,కరుణాకర్, పుల్లూరి రాములు,రావుల ఓదెలు, కార్మికులు, సురేష్,రాకేష్ శంకర్,నరసయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లి నుండీ పోత్తూరు వరకు రోడ్డు నిర్మించాలి

**- ఎమ్మెల్యే గన్నేరువరం వరకే నిర్మాణం చేపిస్తానడం సిగ్గుచేటు**

**- పోత్తూరులో రోడ్డుపై బైటాయించి ధర్నా, నిరసన**

**సూర్య, ఇల్లంతకుంట**



గన్నేరువరం మండలం గుండ్లపల్లి నుండీ పోత్తూరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు కాగా,పోత్తూరుగ్రామం వరకు కాకుండా మండల కేంద్రమైన గన్నేరువరం వరకే రోడ్డు నిర్మాణం చేపిస్తామనడంతో ఎమ్మెల్యేకు సిగ్గుచేటని, మండలం లోని పోత్తూరు గ్రామ శివారులో గల మానేరు బ్రిడ్జి పై మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, పలువురు గ్రామ యువకులు బైటాయించి ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సిదం శ్రీనివాస్ మాట్లాడుతూ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గుండ్లపల్లి నుంచి పోత్తూరు వరకు రోడ్డు కాకుండా కేవలం గన్నేరువరం వరకే వేయిస్తానడం సిగ్గుచేటని విమర్శించారు.ఇల్లంతకుంట మండలానికి కూడా ఎమ్మెల్యే వేనని విషయం మర్చిపోవద్దని హితవు పలికారు.గుండ్లపల్లి నుంచి పోత్తూరు వరకు వెంటనే డబుల్ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల మండలంలో పర్యటించకుండా అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు.విషయం తెలుసుకున్న పోలీసులు వెళ్లి విరమింపజేసే ప్రయత్నం చేయగా భీష్మించికూర్చున్నారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అశ్విని శ్రీనివాస్, గుంటి ఆంజనేయులు, బండారి మహేష్, రోండ్ల కరుణాకర్ రెడ్డి, పట్నం మహేందర్, తోడేటి సతీష్, తిరుమల్, అభి, సతీష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు 'చిరునవ్వు బహుమతి'

**- 'చెల్మెడ' సహకారంతో దుప్పట్ల పంపిణీ**

**సూర్య, వేములవాడ**



వేములవాడ నియోజవర్గంలోని వేములవాడ బీసీ ఎస్సీ బాలుర, బాలికల వసతి సంక్షేమ గృహాలకు, కోనరావుపేట మండలంలోని ధర్మారంలో గల బాలుర వసతి సంక్షేమ గృహానికి, చందుర్తి మండల కేంద్రంలో గల బాలుర వసతి సంక్షేమగృహానికి, రుద్రంగి బాలుర మండల కేంద్రంలో గల వసతి సంక్షే గృహానికి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి చెలిమెడ నర్సింహారావు సహకారంతో దాదాపు 400 పైగా దుప్పట్లను విద్యార్థి విభాగం నాయకులతో కలిసి, మండల అధ్యక్షులు నాయకులు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టిన గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా విద్యార్థులకు బట్టల పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ చలికాలం మాకు దుప్పట్లు చాలా సౌకర్యంగా ఉంటాయని ఆనందం వ్యక్తం చేశారు. మాకు సహాయం చేసిన చెల్మెడకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, జోగిని శంకర్, గోలి మహేష్, నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, కొండ కనకయ్య, వాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం, పోతూ అనిల్ కుమార్, మంత సందీప్, సాయి గౌడ్, దిలీప్, చందుర్తి, రుద్రంగి, కొనరావుపేట మండల అధ్యక్షులు మేకల ఎల్లయ్య, తిరుపతి, మల్యాల దేవయ్య, రుద్రంగి మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్, సెస్ డైరెక్టర్ గంగారం, గ్రామ శాఖ అధ్యక్షులు కమలాకర్ మండలాల ముఖ్య నాయకులు, తదితరులు ఉన్నారు.

## కార్మిక శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు అవగాహనా సదస్సు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో భవన ఇతర నిర్మాణ కార్మికులకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24 నుండి డిసెంబర్ 3 వరకు అవగాహనా సదస్సు నిర్వహించనున్నట్టు కార్మిక శాఖ సహాయ కమీషనర్ సురేంద్ర కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహనా సదస్సులో భవన ఇతర నిర్మాణ కార్మికుల రిజిస్ట్రేషన్ రెన్యువల్, ఫిర్యాదుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. వివరాలకు జగిత్యాల సహాయ కార్మిక శాఖ సెల్ 94925 55257, మెట్పల్లి 9492555249 కు సంప్రదించాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు పురాతన పాఠశాల విద్యార్థి ఎంపిక

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పురాతన ఉన్నత పాఠశాలలో చదువుతున్న అక్షిత్ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈనెల 25 నుండి కరీంనగర్లో జరగబోయే బాస్కెట్బాల్ రాష్ట్రస్థాయి పోటీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల అర్బన్ ఎంఈఓ చంద్రకళ, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్, పిఆర్టిఓ జిల్లా అధ్యక్షులు ఆనందరావు, పాఠశాల పిడి శ్రీనివాస్ అభినందించారు

## వివేకవర్ధిని ఉన్నత పాఠశాలలో ఘనంగా ఎన్‌సిసి అవతరణ దినోత్సవం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని వివేకవర్ధిని ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరం సత్యం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి అత్యవసర పరిస్థితుల్లో సేవల నిమిత్తం సిద్ధంగా ఉంచడం ఎన్.సి.సి ప్రధాన లక్ష్యం అని అన్నారు.స్కూలు రోజులనుంచి తలపై ఎర్రటి కుచ్చులుగల టోపి తో ఖాకీ దుస్తులు ధరించి, శిక్షణ తీసుకునే విద్యార్థులనే ఎన్.సి.సి. స్టూడెంట్స్ అంటామని,నేటి చిన్నారులే రేపటి పౌరులని,క్రమశిక్షణాయుత,దేశభక్తిగ పౌరులను తయారు చేయడమే ఎన్.సి.సి. ముఖ్య ఉద్దేశము అన్నారు.ఎన్.సి.సి.లో చేరే పిల్లలు దృఢ చిత్తము తో శిక్షణ సాగిస్తుంటారని,ఎన్ సి సి సర్టిఫికెట్ ద్వారా విద్యా ర్థినీ విద్యార్థులు ఉన్నత చదువులకు,ఉద్యోగ అవకాశాలకు తోడ్పడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వివేకవర్ధిని ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షునిగా గంగాధర్

**సూర్య,రాయికల్**





తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాయికల్ మండల శాఖ అధ్యక్షునిగా బొల్లె గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా పల్లి రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ జరుగగా ఎన్నికల అధికారిగా లక్ష్మీకాంతం,ఎన్నికల పరిశీలకులుగా వై. గంగాధర్ వ్యవహరించారు.ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్ష, కార్యదర్శులను ఉపాధ్యాయులు అభినందించారు.

## నేడు కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల వ్యక్తులతో సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామ పంచాయతీ-2025 ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియపై ఆదివారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపిడిఓ బద్రి శైలజరాణి తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యులలో మహిళలకు రిజర్వేషన్‌ల స్థానం లాటరీ పద్ధతి ద్వారా కేటాయించడం జరుగుతుందన్నారు. కావున రాజకీయ పార్టీలు హాజరు కావాలని ఆమె కోరారు.

# లేబర్ కోడ్‌ల ప్రతులు దగ్ధం

**సూర్య-గోదావరిఖని:**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మికులకు నష్టం కలిగించేలా.. కంపెనీలకు అనుకూలంగా ఉన్నాయనే కారణంతో లేబర్ కోడ్ ల ప్రతులను ఇక్కడి సింగరేణి బొగ్గు బావులపై కార్మికులు దగ్ధం చేశారు. జిడికె-1 ఇంక్లయిన్, 2ఏ, 11 ఇంక్లయిన్ బొగ్గు బావులపై గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం, సిఐటియు, హెచ్ఎంఎస్ నాయకత్వంలో కార్మికులు లేబర్ కోడ్ ల అమలను వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టారు. గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి పాత లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న పరిశ్రమల్లో అమలు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ అఖిల భారత స్థాయిలో అన్ని కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు కార్మిక ఉద్యోగ సంఘాలు అనేక నిరసనలు భారత్ బందులు, టోకెన్ సమ్మెలు నిర్వహించినప్పటికీ ఆ నల్ల చట్టాలను అమలు చేయడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడడానికి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చడానికి ఈ కోడ్స్ అమలులోకి తీసుకువచ్చిందని, వీటికి వ్యతిరేకంగా ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో జిఎల్ బికేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.నరేష్,



రామగుండం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ, కోశాధికారి గుండేటి మల్లేశం, ఆర్జీ-1 డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.ప్రసాద్, కార్యదర్శి చింతల శేఖర్, సిఐటియు, హెచ్ఎంఎస్ నాయకులు శివరాం రెడ్డి, ఆరేపల్లి రాజమౌళి, సంపత్, ఐఎఫ్ టియునాయకులు ఐ.రాజయ్య, ఎం.కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లిలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్య, జమ్మికుంట రూరల్**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ప్రతి మహిళ సగౌరవంగా జీవించాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ప్రతి మహిళకు నాణ్యమైన ఇందిరమ్మ చీరల పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టారు. దీనిలో భాగంగా శనివారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివా రెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం ఆధ్వర్యంలో స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంటేనే ప్రజా సంక్షేమం కోసం ఆలోచన చేసి ప్రతి పనిలో నాణ్యతను చూపించి ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మ్యాకమల్ల అశోక్, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పంచాయితీ కార్యదర్శి అంజిరెడ్డి, సిఏలు ప్రియాంక, పరమేశ్వరి, స్వప్న, స్వశక్తి మహిళా సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**- తల్లిదండ్రుల బాగోగులు విస్మరిస్తే పిల్లలకిచ్చిన ఆస్తి వెనక్కి: జిల్లా జడ్జ్ రత్న పద్మావతి**

**సూర్య మల్లాపూర్**



విద్యార్థులు న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిట్టూరి రత్నపద్మావతి అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో మెట్‌పల్లి మండల లీగల్ సర్వీసెస్ ఆద్వర్యంలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మోడల్ స్కూల్ లో రుద్ర బుచ్చిరాజం స్మారకార్థం ఎర్పాటు చేసిన సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చట్టాలపై తప్పకుండా అవగాహన కలిగియుండాలన్నారు. తప్పు చేశాక తెలియక చేశాం, వదిలేయండి అంటే కుదరదని తప్పుకు తగ్గ శిక్ష తప్పదని అన్నారు. తల్లిదండ్రుల బాగోగులు విస్మరిస్తే పిల్లలకు ఇచ్చిన ఆస్తి తిరిగి తల్లిదండ్రులకే చెందుతుందని 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన తల్లిదండ్రుల వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం అండగా నిలుస్తుందని వాఖ్యానించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంరక్షణ చట్టాల పైన, వ్యసనాలకు బానిసైతే జరిగే పరిణామాల పైన, అమ్మాయిల పైన చెడుగా ప్రవర్తిస్తే వచ్చే శిక్షల పైన అవగాహన తప్పనిసరి ఉండాలని తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు న్యాయమూర్తి సుగాలి నారాయణ, సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, జూనియర్ సివిల్ జడ్జిలు నారం అరుణ్ కుమార్, కాసుల్ల పావని, డిఎస్పి రాములు, జిల్లా విద్యాధికారి రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, రిటైనార్ లాయర్ కాజీపేట స్రవంతి, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి సురేష్, సీఐ అనిల్ కుమార్, తహాశీల్దార్ గుగ్గిళ్ల రమేష్, మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి, ఎస్ఐ లు రాజు, కిరణ్ కుమార్, అనిల్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భూమేశ్వర్, ఎస్ఎంసి చైర్మన్ తేజశ్రీ, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి

**- గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణం కోసం**

**రూ. 5 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం**

**- హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

**సూర్య గంగాధర**



గంగాధర మండలం తో పాట చుట్టు ప్రక్కల మండలాలకు చెందిన పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత అందుబాటులోకి తీసుకురావాలన్న కృషి ఫలించిదని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ఆవశ్యకతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చొప్పదండి నియోజకవర్గం డిగ్రీ కళాశాలను మంజూరు చేయించారన్నారు. 20 ఏళ్ల నిరీక్షణకు తెరపడిందన్నారు. డిగ్రీ కళాశాల మంజూరు చేయించితే సరిపోలేదని, కళాశాలకు సొంత భవనం ఉండాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సొంత భవన నిర్మాణానికి రూ. 5 కోట్ల మంజూరు అయినట్లు తెలిపారు. గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుతోపాటు, అంత భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చొప్పదండి నియోజకవర్గ ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తాయి.

## క్రికెట్ జట్టు క్రీడాకారులకు టీ షర్ట్స్ స్పాన్సర్స్ చేసిన కొత్త జైపాల్ రెడ్డి.

**సూర్య గంగాధర**

గంగాధర మండల కేంద్రంలో ఉమ్మడి జిల్లా క్రికెట్ గ్రేస్ బాల్ టోర్నమెంట్గలో పాల్గొంటున్న క్రీడాకారులకు కొత్త జయపాల్ రెడ్డి స్పాన్సర్డి చేయగా యాదవ సంఘం అధ్యక్షుడు నాగారపు సత్య%శీ% క్రీడాకారులకు అందించారు. పదిహేను రోజులుగా జరుగుతున్న క్రీడలలో కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ సోఫా అకాడమీ మధ్యలో హొరా హొరి మ్యాచ్ లో క్రికెట్ అసోసియేషన్ కరీంనగర్ జట్టు గెలుపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఠాగూర్,చెక్కబండి ప్రశాంత్ రెడ్డి,మోతె శ్రీహరి రెడ్డి, గుర్రం మనోజ్ సాయి కృష్ణ, క్రికెట్ కోచ్ గంట విజయ్, లవకుమార్, ప్రణయ్, ఉపేందర్, రాసురి సంజీవ్, హరిపటేల్, అలషి, వేణు, హరీష్, పాల్గొన్నారు.



## కార్మికుల ఫిర్యాదుల స్వీకరణకు త్వరలో వాట్సాప్ నెంబర్

**- కార్పొరేట్ వైద్యం లో జాప్యం లేకుండా చర్యలు**

**- పలు సమస్యలపై సత్వర పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు**

**- డయల్ యువర్ సీఎండీ కార్యక్రమంలో చైర్మన్, ఎండీ నూనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సమస్యలపై, సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై కార్మికుల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని సంస్థ సీఎండీ నూనావత్ బలరాం నాయక్ శనివారం ప్రారంభించిన డయల్ యువర్ సీఎండీ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. సింగరేణి లోని దాదాపు అన్ని ఏరియాల నుంచి 40 మంది కార్మికులు చైర్మన్ కు ఫోన్ చేసి వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎండీ నూనావత్ బలరాం నాయక్ మాట్లాడుతూ... సింగరేణి కార్మికుల ఫిర్యాదుల స్వీకరణకు, పరిష్కారానికి వీలుగా త్వరలో ఒక వాట్సాప్ నెంబరును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కార్మికులకు ఎదురయ్యే ఇబ్బందులను తెలియజేయడానికి, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లిన సమయంలో అనుమతుల జారీ వేగంగా జరిగేలా, వైద్య సేవల విషయంలో జాప్యం లేకుండా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్ లో కార్పొరేట్ ఆసుపత్రిని ఏర్పాటు చేయబోతున్నామని, దీని ద్వారా సింగరేణి ఉద్యోగుల కు మెరుగైన వైద్య సేవలు అందించబోతున్నట్లు తెలిపారు. ఉద్యోగుల క్వార్టర్లలో సౌకర్యాల పెంపుద లకు సివిల్ విభాగానికి ఆదేశాలు ఇచ్చారు. మెడికల్ బోర్డును ఈ నెలలో నిర్వహిస్తామని ప్రకటించారు. గైర్హాజరీలు చేసే ఉద్యోగులకు తోటి ఉద్యోగ ులుగా కౌన్సిలింగ్ ఇవ్వాలని తనకు ఫోన్ చేసిన కార్మికులకు సీఎండీ సూచించారు. సీఎండీ తో మాట్లాడే అవకా శాన్ని కల్పిస్తూ ప్రత్యేక కార్య క్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ ఁజేశారు. సాయంత్రం 04.00 గంటల నుంచి 05.00 వరకు డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం ఉంటుందని, తొలుత చెప్పినప్పటికీ కార్మికుల నుంచి అనూహ్య స్పందన లభించడంతో కార్యక్రమాన్ని 06.00 గంటల వరకు కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం(కో-ఆర్డినేషన్) తాడబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.



## మండలానికి చేరిన ఇందిరమ్మ చీరలు..

**- ఇంటింటికీ తిరిగి, మహిళలకు బొట్టు పెట్టి గౌరవంగా చీరలను పంపిణీ**

**సూర్య జూలపల్లి**

మండలంలోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణి చేసే ఇందిరమ్మ చీరలు మండల కేంద్రంలోని సెర్ఫ్ కార్యాలయానికి శనివారం చేరుకు న్నాయి. మండలంలోని 13 గ్రామపంచాయతీలకు సంబంధించి 7647 మంది మహిళలకు చీరలను సరఫరా చేయనున్నట్లు ఏపిఎం సుధాకర్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల అనంతరం మండలంలోని అన్ని గ్రామాల మహిళలకు సెర్ఫ్ ఆధ్వర్యంలో సీఏలు మహిళలకు చీరలు పంపిణీ చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నారన్నారు.ఇందిరమ్మ చీరల పంపిణిపై అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేసిన ప్రకారం ఇంటింటికి ఇందిరమ్మ చీర పంపిణీ చేయాలి. గ్రామ స్థాయిలో బృంద సభ్యులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి బొట్టుపెట్టి చీరలు అందజేయాలి. ఎస్‌హెచ్‌జీ వెలుపల ఉన్న మహిళలకు వెంటనే సభ్యత్వం చేసుకొని వెంటనే చీర పంపిణీ చేయాలి. మహిళా స్వయం సహాయక బృందాల ప్రాముఖ్యతపై మండలస్థాయి కార్యక్రమాలు నిర్వహించాలి. చీరల పంపిణీ వివరాలు తప్పనిసరిగా ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలి. ఇందిరమ్మ చీరల పంపిణీ క్రమశిక్షణగా, పారదర్శకంగా నిర్వహించాలి. 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకు చీర అందాలన్నారు. కొత్త లబ్ధిదారుల గుర్తింపుకు పౌర సరఫరా శాఖ సహకారం తీసుకోవాలి. ఇందిరమ్మ చీరలకు సంబంధించి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ఫ్) మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. ప్రతీ మహిళకు బొట్టు పెట్టి చీరలు పంపిణీ చేయాలని స్పష్టం చేసింది. చీరలు తీసుకునేందుకు లబ్ధిదారులు ఆధార్ కార్డు చూపించాల్సి ఉంటుంది. అలాగే చీరలు తీసుకున్నాక ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ద్వారా రికార్డు చేసి,ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేసి, లబ్ధిదారుల ఫొటోను తీసి చీర అందజేస్తారు.

# విద్యా రంగానికి చేసిన సేవ భవిష్యత్తుకు బంగారు బాట

**- జయన్న ఫౌండేషన్ అధినేత జైపాల్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్ రూరల్**

సమాజంలో విద్యా రంగానికి చేసిన సేవ పిల్లల భవిష్యత్తు తో పాటు సమాజ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసినట్లు అవుతుందని జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో పిల్లల మంచి నీటి సౌకర్యార్థం పైప్ లైన్, కరెంటు మోటార్ సౌకర్యం, పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు, బాలికలకు సానిటరీ నాప్కిన్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం బాగుపడాలంటే విద్య రంగానికి చేతనైన సాయం మనం చేయాలని, అలాంటి సాయం వల్ల మేధావులైన పిల్లలు దేశానికి తయారవుతారని అన్నారు. ఇతర సాయాలు చేసిన అవి తాత్కాలికమే కానీ విద్యారంగానికి చేసే సేవలు భవిష్యత్తుకు పునాదులు వేసినట్లు అవుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుపేదలకు, మధ్య తరగతి వర్గాల వారికి విద్య రంగంలో, వైద్యరంగంలో సేవలను అందించడానికి తాను జయన్న ఫౌండేషన్ స్థాపించినట్లు తెలిపారు. తన



శ్రీమతి మాజీ ఎంపిటిసి గుడిపాటి సరిత సైతం పేదలకు సేవ చేయాలనే ఉద్దేశం ఉండడంతో ఇద్దరం కలిసి హుజురాబాద్ మండలంలోని 1250 మందికి ఉచితంగా నేత్ర శస్త్ర చికిత్సలు జరిపించినట్లు తెలిపారు. వృద్ధులైన అనేక మంది కంటిచూపు తక్కువై బాధపడుతున్న వారంతా తమను సంప్రదిస్తే వారికి శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో శస్త్ర చికిత్సలు నిర్వహించి వారి జీవితంలో వెలుగులు నింపినట్లు తెలిపారు. గత ఏడాది పదవ తరగతి చదివి పరీక్షలు రాసే నిరుపేద పిల్లలకు ప్రతి ఒక్కరికి 700 రూపాయలు, పరీక్ష ప్యాడ్లు అందజేసినట్లు తెలిపారు. తమ గ్రామంలోని మాలపల్లిలో ఐదు లక్షల వ్యయంతో మంచి నీటి ప్లాంటును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం మాజీ ఎంపిటిసి సభ్యురాలు గుడిపాటి సరిత మాట్లాడుతూ తమకు తోచినంతలో పేదలకు సాయం చేసే ఉద్దేశంతో కందుగుల పాఠశాల విద్యార్థులకు లక్ష రూపాయల వ్యయంతో మంచినీటి సౌకర్యం కోసం పైప్ లైన్ కరెంటు మోటార్ ఇప్పించడమే కాకుండా పాఠశాలలో చదివే 143 మందికి ప్లేట్లు, గ్లాసులు ఉచితంగా అందించినట్లు తెలిపారు. బాలికలకు సానిటరీ నాప్కిన్స్ అందజేసినట్లు ఆమె తెలిపారు. ప్రజాసేవలో తామిద్దరం శక్తి వంచన లేకుండా పాల్గొంటున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బెల్లి రాజయ్య మాట్లాడుతూ... నిరుపేదలకు సేవలు చేయడానికి ముందుకు వచ్చిన జయన్న ఫౌండేషన్ అధినేత జైపాల్ రెడ్డి - సరితలు అభినందనీయులని అన్నారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి సరిత దంపతులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, నాయకులు ఇమ్మడి దయాకర్, ప్రధానోపాధ్యాయులు సంజీవ రెడ్డి, వీరన్న నాయక్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం జీవితాలను మార్చేస్తుంది

**- జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్య**

**సూర్య, చొప్పదండి**

నలుమాసు లింగయ్య శివలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చొప్పదండి మండలం రాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మ్యాథమెటికల్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన డి ఈ ఓ మండయ్య మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను మార్చేసేది పుస్తక పఠనమనీ తను చిన్నప్పుడు ఒక స్వచ్ఛంద సంస్థ ద్వారా అందుకున్న పుస్తకం ద్వారానే నేను రాసిన ప్రతి పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించి ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. నలుమాసు లింగయ్య శివలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ వారు పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ తో పాటు మ్యాథ్స్ ఫండమెంటల్ బుక్ ఇవ్వడం శుభపరిణామని ఈ పుస్తకం మీకు డిగ్రీ వరకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో చదువుకు సహాయం చేయడానికి చాలామంది ముందుకు వస్తున్నారని విద్యార్థులు చేయాల్సిందల్లా ఉన్నత లక్ష్యాలు కలిగి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ట్రస్ట్ సభ్యులు జిల్లా ప్రధాన ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు నలుమాసు సుదర్శనం మాట్లాడుతూ ఇదే పాఠశాలలో మీ లాగానే విద్య అభ్యసించి ఈ స్థాయికి చేరుకున్నామని ఈరోజు సమాజానికి కొంత ఇచ్చే స్థాయికి ఎదిగామని మీరు కూడా ఆ రకంగా ఇచ్చే స్థాయికి ఎదగాలని సూచించారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు



ముత్తారం మండల విద్యాధికారి నలుమాసు హరి ప్రసాద్ మాట్లాడుతూ జీవితంలో గణితం చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని గణితంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తే జీవితంలో స్థిరపడడం సులభమని పేర్కొన్నారు. చొప్పదండి మండలం విద్యాధికారి పి మోహన్ మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ ఏ కాకుండా విద్యార్థుల హాజరును ప్రోత్సహించడానికి అత్యధిక హాజరు కలిగిన విద్యార్థులకు నగదు పారితోషకం ఇవ్వడం ద్వారా విద్యార్థులకు ప్రేరణగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కమటాల రామ్మోహన్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధిస్తే తగిన సహాయం అందించడానికి మా ట్రస్ట్ ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. ట్రస్ట్ అధ్యక్షులు నలుమాసు రాజేశం మాట్లాడుతూ స్వంత గ్రామం మీద అభిమానంతో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ట్రస్ట్ సభ్యులు అరుణ్ విద్యార్థులకు పదవ తరగతి తర్వాత ఎలాంటి పరీక్షలు రాయవచ్చునే విషయాన్ని వివరంగా తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినకర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ద్వారా మా పిల్లలకి అందించిన మెటీరియల్ ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేయడానికి కృషి చేస్తామని తెలియజేస్తూ ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వేణుగోపాల్, గణేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కూలిపోయిన చెక్ డ్యామ్ పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**సూర్య, ఓదెల**

ఓదెల మండలం గుంపుల , శంబునిపల్లి పల్లె గ్రామాల మధ్యలో చెక్ డ్యామ్ శుక్రవారం రాత్రి కూలిపోవడంతో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ డ్యామ్ నిర్మాణం చేయడం మూలాన చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు భూగర్భ జలాలు పెరిగి సాగునీటికి ఎటువంటి కొరత లేకుండా రైతులందరూ పంటలు పండించడానికి అనుకూలంగా ఉండేదని, కానీ ఈరోజు ఈ చెక్ డ్యామ్ ను కొంతమంది దురుద్దేశంతోని పేల్చి వేసినట్టుగా అనుమానం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా ఇసుక మాఫియాకు సంబంధించినటువంటి వ్యక్తులే ఇటువంటి దుర్మార్గమైనటువంటి పని చేసినట్టుగా కనబడుతుందని ఆయన అన్నారు. మరి ఈ విషయంలో మరి ప్రభుత్వం తప్పకుండా దీని మీద చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఇటువంటి దుర్మార్గమైన పని చేసినవారిని పట్టుకొని తగిన శిక్ష విధించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యూత్ మండలం అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాజీ సర్పంచ్ సంపత్, సదారెడ్డి, గోవిందుల ఎల్లస్వామి, చర్లపల్లి సురేష్ గౌడ్,ఉప్పుల శ్రీనివాస్,పర్శరాములు,మద్రిపల్లి కుమార్,బుచ్చయ్య,లింగయ్య,గంధం శ్రీనివాస్,గణేష్,శివ,వెంకన్న,అశోక్,అజయ్,ఇట్యాల శ్రీనివాస్,సంపత్ తదితరులు వున్నారు.

## విద్యార్థులు భవిష్యత్తు ప్రణాళికతో చదువుకోవాలి

**- ఎస్సై రమేష్.**

**సూర్య ఓదెల**

కొలనూర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాఠశాల విద్యార్థినీ-విద్యార్థులకు అవగాహన సదస్సును పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండని అమ్మాయిలకు వివాహం చేస్తే దాని బాల్యవివాహం అంటారు. అలాంటి వాటిని ప్రభుత్వం నిషేధించింది ఎక్కడైనా బాలవివాహము జరుగుతున్నట్టుగా తెలిస్తే పోలీస్ వారికి తెలుపాలని ఆయన అన్నారు. విద్యార్థులు అవసరం మేరకు మాత్రమే మొబైల్ ఫోన్ వాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ,మంచి ప్రవర్తన కలిగి ఉపాధ్యాయులతో తోటి విద్యార్థులతో క్రమశిక్షణతో కూడిన ఉండాలని. లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ లక్ష్యాన్ని సాధించే దిశలో భవిష్యత్తు ప్రణాళికతో తెలిపారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు భవిష్యత్తు బాటలాగా ఉంటారు కాబట్టి వారు మందలించిన అది విద్యార్థులకు మంచి విద్యను బోధించడానికి అని గుర్తించాలి. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో సమాజంలో మంచి పౌరుడిగా ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకోవాలని చదువుతో పాటు సమానంగా క్రీడల్లో పాల్గొనాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్ చేయరాదని, హెల్మెట్ ధరించే డ్రైవింగ్ చేయాలి. గంజాయి, మత్తు పదార్థాలకు గుట్కాల మద్యపానియాల అలవాట్లకు దూరంగా ఉండాలి అమ్మాయిలు, మహిళలు పట్ల గౌరవం కలిగి, ఈవ్ టీజింగ్, రాగింగ్ వంటి వాటి జోలికి వెళ్లకూడదని, తల్లిదండ్రులను గురువులను ఉపాధ్యాయులను గౌరవించాలి ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని మంచిగా చదువుతూ ముందుకు సాగాలి అని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఏసుదాసు , ఉపాధ్యాయులు ,విద్యార్థులు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు..

**- కసరత్తు పూర్తి చేసిన అధికారులు..**

**సూర్య రామడుగు**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం రాష్ట్ర ప్రభుత్వం 50% రిజర్వేషన్ మించకుండా జీవో జారీ చేసింది. దీంతో రామడుగు మండల ఎంపీడీవో కార్యాలయంలో రోస్టర్ విధానంలో సర్పంచి స్థానాలకు మండలంలోని అన్ని గ్రామాలకు రిజర్వేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.. ఇక రిజర్వేషన్ల జాబితాను ప్రకటించడమే మిగిలింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బీఆర్ఎస్ అభ్యర్థి పై 25వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందడం కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ అందుకుంది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. డిసెంబర్ రెండో వారంలో ఎన్నికలు జరగనున్నాయి.

## ఘనంగా అభయాంజనేయ స్వామి ప్రతిష్టాపన మహోత్సవం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం పరిధిలోని కనపర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి, నాగదేవత దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తు న్నారు. ఉత్సవాలలో భాగంగా రెండవ రోజున నిత్యపూజ, స్థాపిత హోమ ములు, దేవతా మహాభిషేకం, ధాన్యాధివాసం, పుష్పాధివాసం వంటి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమం (అన్నదానం) జరిగింది. ?ఈ పూజా కార్యక్రమాలన్ని వేద పండితులు వీణవంక గూడ జగదీశ్వర్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ?ఈ మహోత్సవంలో ఆలయ కమిటి సభ్యులు, హనుమాన్ భక్తులు, మహిళా భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**సూర్య, వీణవంక**

తెలంగాణ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 17,500 చెక్కును లబ్దిదారుడు గిరావేనా తిరుపతికి అందజేయడం జరిగింది. ?ఈ చెక్కును నర్సింగాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగాడి రాజిరెడ్డి గారి చేతుల మీదుగా లబ్దిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ?యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం సురేందర్ రెడ్డి, ?దాసారపు గురువయ్య, ?కోమాల్ రెడ్డి,బందే అలీ, కిషోర్, అజయ్, యువ నాయకులు అనిల్, కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## 24న ధర్నాకు సిద్ధమైన అసిస్టెంట్ హెల్పర్లు

**సూర్య, వేములవాడ**

అసిస్టెంట్ హెల్పర్లు పదోన్నతులకై చేపడుతున్న నిరసన ఐదవ రోజుకు చేరుకుంది. శనివారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో 147 మంది అసిస్టెంట్ హెల్పర్లు పాల్గొన్నారు. పాలకవర్గం నుండి స్పందన రాకపోవడంతో, 24వ తేదీ సోమవారం పెద్ద ఎత్తున ధర్నాకు పిలుపునిచ్చారు.

సూర్య
www.suryaa.com



# విద్యార్థులలో కనీససామర్థ్యాలను పెంపొందించాలి

## -మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్

**సూర్య బాల్కొండ:**

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్కొండలో నిర్వహించిన,బాల్కొండ,ముప్కాల్ ప్రాథమిక పాఠశాలల సముదాయాల సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల యొక్క విద్యా సామర్థ్యాలను పెంపొందించుటకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు ప్రగతి లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకమైన శిక్షణను ఇచ్చి విద్యా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు కృషిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫండమెంటల్ లెర్నింగ్ సర్వే కు విద్యార్థుల యొక్క తరగతి బోధన చేయాలని సూచించారు. మూడవ తరగతి చదువు తున్న విద్యార్థులను మూ డు విభాగాలుగా విభజించి వారిని బి గ్రేడ్ లో ఉన్న విద్యార్థులను ఏ గ్రేడ్లకు వచ్చేలాగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా సి




గ్రేడ్లో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయులచే బోధన చేయాలని ఆయన అన్నారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు పాఠశాల యొక్క ప్రగతి నివేదికలను రూపొందించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయాలన్నారు , ఎఫ్ ఆర్ ఎస్. అటెండెన్స్ తప్పకుండా వేసుకో వాలని అదేవిధంగా విద్యార్థుల యొక్క ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ రోజు 10 గంటల లోపు తీసుకోవాలని, మధ్యాహ్న భోజన రోజు వారి వివరాలను ప్రతి రోజు ఆరోజు ఆన్లైన్లో పొందుపరచాలన్నారు,. చాలా రోజులుగా పాఠశాలకు రాని విద్యార్థులను గుర్తించి వారికి పాఠశాలలో చేర్పించే విధంగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఆయన అన్నారు. యుడైస్ వెబ్సైట్లో పాటశాల వివరాలను సరిచూసుకొని పొందుపరచాలని సూచించారు. తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం విద్యార్థులను గుర్తించి వారి వివరాలను ఆన్లైన్ చేయాలనిఆయన అన్నారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని చించారు. అదేవిధంగామధ్యాహ్న భోజన నిర్వాహకులతోవంటగదిలను శుభ్రపరచాలని విద్యార్థులకునాణ్యమైన భోజనం అందించాలని,5.0 స్పెషల్ క్యాంపెయిన్ పూర్తి చేయాలన్నారు. ఆయనఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం ప్రశాంత్ కుమార్, కాంప్లెక్స్ సెక్రటరీ రాస రవి కుమార్, స్టేట్ రిసోర్స్ పర్సన్ బోయడ నరసయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సీఆర్పీలు ప్రభాకర్, రజిని తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**సూర్య కోనరావుపేట**



మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటి ప్రయోజనం ప్రతి కుటుంబానికి చేరడం లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య తెలిపారు.
శనివారం సుద్దాల గ్రామంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎంపిడివో స్నిగ్ధ,తహశీల్దార్ వరలక్ష్మి తో కలిసి ఆయన స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలను అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ ఎల్లయ్య మాట్లాడుతూ, మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రేయస్సు చేకూరుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన, ఆకర్షణీయ రంగులతో ఉన్న చీరలను అందించడం మహిళల్లో ఆనందం నింపుతోందని పేర్కొన్నారు.సిరిసిల్ల నేతకార్మికులతో చీరలను నేయించడం ద్వారా వేలాది మంది నేతకార్మిక కుటుంబాలకు ఉపాధి కల్పించిన ఘనత కూడా సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం సరస్వతి,సుద్దాల గ్రామ స్పెషల్ ఆఫీసర్ అరిఫ్ పాషా .కార్యదర్శి అభిలాష్.ఇందిరమ్మ కమిటీ సభ్యులు కచ్చకాయల బాలరాజు. నీరటి సంజీవ్. దొబ్బల దేవయ్య. సుంకరి రెడ్డి. బుర్ర జ్యోతి రమేష్, ఉప్పుల గంగయ్య. బాధ వేణి బాలరాజు . దండు ప్రభాకర్ నీరటి రవి. వంగాల శ్రీనివాస్. నీరటి సురేష్. బాధ వేణి కనకయ్య. టేకుమల్ల కృష్ణ ప్రసాద్. ఎర్రవెల్లి విజయ్. అల్వాల అంజయ్య. ఎర్రవెల్లి సందీప్. అలువాల రవి. తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ చిత్రపటానికి క్షిరాభిషేకం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం నిమ్మపల్లి లో కేటీఆర్ చిత్రపటానికి ఆటో కార్మికులు పాలభిషేకం చేశారు.అనంతరం టపాసులు పేల్చి సంబరాలు జరిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఉన్న ఆటో యూనియన్ డ్రైవర్లకు తన స్వంత ఖర్చులతో ప్రమాద భీమా చేయించడం జరిగిందన్నారు.ఆటో డ్రైవర్లు అండగా ఉన్న కేటీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ సర్పంచ్ కదిరే శ్రీనివాస్,నాయకులు దొంతరవేణి శ్రీనివాస్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్,ప్రవీణ్,తిరుపతి గౌడ్, ఆటో యూనియన్ సభ్యులు ఉన్నారు.



### ఆర్యవైశ్య అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గుప్తా

## ఆధ్వర్యంలో వైశ్య అధ్యక్ష ఎన్నికలు

**సూర్య కామారెడ్డి జిల్లా**



యెల్లారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్ష ఎన్నికల గురించి ఈనెల తేది 24 సోమవారం - అధ్యక్ష స్థానం ఎన్నిక కొరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 10:00 గం. ల నుండి సాయంత్రం 5:00 గం. ల వరకు.. ఉంటుందని అన్నారు 2. తేది 25- మంగళవారం, నామినేషన్ల పరిశీలన.సరిగ్గా లేని నామినేషన్ల తిరస్కరణ. జరుగుతుందని తెలియజేశారు తేది 26 బుధవారం సాయంత్రం 5:00 గం. ల వరకు నామినేషన్ల ఉపసంహారణ. ఆ తరువాత అధ్యక్షులు గా పోటీ చేసే అభ్యర్థుల పేర్ల ప్రకటన. ప్రకటిస్తామని తెలిపారు 4. తేది 29. శనివారం అధ్యక్ష స్థానం కొరకు జరిగే ఎన్నికల పోలింగ్. సమయం ఉదయం 10:00 గం. ల నుండి సాయంత్రం 5:00 గం. ల వరకు. జరుగుతాయని అనంతరం ఎన్నికల ఫలితాల ప్రకటన. చేస్తామని తెలిపారు ,ఎన్నికల ప్రక్రియ మొత్తం ( నామినేషన్ల నుండి ఫలితాల వరకు ) మన ఎల్లారెడ్డి వైశ్య భవన్ నందే జరుగుతుందనీ తెలిపారు. అధ్యక్ష స్థానం కొరకు పోటీ చేసే అభ్యర్థి మన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యందు సభ్యత్వం కలిగి 2 సంవత్సరాలు పూర్తి చేసి ఉండాలి.ఈ అధ్యక్ష ఎన్నికలలో ఓటు వేయడానికి 18 సంవత్సరాలు నిండిన వారు అర్హులు, అలాగే ఆధార్ కార్డు లో ఎల్లారెడ్డి మండలం చిరునామా ఉండాలి అని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గుప్తా, తోపాటు కూర విట్టల్ గుప్తా, మంబుజిపేట నర్సింలు గుప్తా, కృష్ణ గుప్తా పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, శంకరపట్నం**




శంకరపట్నం మండలంలోని కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. అంబలాపూర్ గ్రామానికి చెందిన వీరగోని నరేష్ (35) మద్యానికి బానిసై ఇంట్లో తరచూ కలహాలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన నరేష్ పురుగుల మందు సేవించడంతో పరిస్థితి విషమించి మరణించాడు. ఈ విషయం పై మృతుడి తండ్రి వీరగోని కొమురయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి, మరణానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది.

## పదవి భాద్యతలను స్వీకరించిన ఫాక్స్ పాలక వర్గం

**సూర్య - కథలాపూర్**



కథలాపూర్ మండలంలోని భూషాన్ రావు పేట సింగిల్ విండో పాలక వర్గం శనివారం పదవి భాద్యతలను చేపట్టారు. అనంతరం మార్క్ ఫేడ్ మాజీ అధ్యక్షుడు , ఫాక్స్ అధ్యక్షుడు లోక బాపు రెడ్డి మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాలతో సింగిల్ విండో పాలక వర్గం సభ్యులు పదవి భాద్యతలను చేపట్టి,వారితో సమావేశం ఏర్పాటు చేసి పలు అభివృద్ధి పనులకు తీర్మానాలను చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ మిట్టపల్లి లక్ష్మీ గంగారెడ్డి, డైరెక్టర్లు గుండారపు గంగాధర్, క్యాతం అనంతరెడ్డి, ఆకుల నర్సయ్య, పంచిత శంకర్,లోక రాజారెడ్డి, మార్గం శ్రీనివాస్,అంబటి రవి,తీపి రెడ్డి శ్రీకాంత్, రాగుట్ల సాయమ్మ ఫ్యాక్స్ సీఈవో ఉషాకోల అరుణ్ , పాక్స్ సిబ్బంది నక్క రవి, రాగుట్ల విజయ్ , సంజీవ్ భానుచందర్ తదితరులు ఉన్నారు.

## పెళ్లి కూతురికి రూ.9 వేలు ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన రాసభక్తుల సాంబయ్య కూతురు వివాహానికి రూ.9 వేలు ఆర్థిక సహాయం ను కాంగ్రెస్ నాయకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు ముస్త్యాల దామోదర్, బొల్లంపల్లి తిరుపతి గౌడ్, చెవ్వ శంకరయ్య, కమాన్ పూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రెబల్ రాజ్ కుమార్, గడ్డం బాపు, ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ గునిగంటి వెంకట స్వామి, గడ్డం మదనయ్య, జంగిలి కొమురయ్య, ముత్యం తిరుపతి, జూలపల్లి యువజన గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం రాజమహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## విరిగిన మూడు విద్యుత్ స్తంభాలు లారీపై కేసు నమోదు

**సూర్య బోయినపల్లి..**



కొరేం గ్రామ శివారులోని కొండపొచమ్మ రోడ్డుపై వడ్లు లోడ్ చేసిన లారీ, డ్రైవర్ వినోద్ , తిరాజ్ హెవీ లోడ్ చేసుకుని ఈనెల 15వ తేదీ వెళ్తున్న సందర్భంలో లోడ్ విద్యుత్ లైన్ను తాకి SS-1x/ 100/100 KVV ట్రాన్స్ఫార్మర్కు చెందిన ఎల్ టి లైన్ దెబ్బతిని మూడు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. దెబ్బతిన్న స్తంభాల విలువ సుమారు రూ. 45,000 రూపాయలు. సెస్ అదనపు అసిస్టెంట్ ఇంజినీర్ గడపక ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రామకాంత్ తెలిపారు.

## అడ్రియాల గనిలో హెచ్ఎంఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఎపిఎ డివిజన్ అడ్రియాల గనిలో హెచ్ఎంఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల కోసం పోరాడే పార్టీ ఏది అయిన ఉంటే అది హెచ్ఎంఎస్ యూనియన్ అని, రెండు సంవత్సరాలు, మూడు సంవత్సరాలు ఉన్న కార్మికులకు ఆన్ ఫిట్ చేసి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం పోరాటం చేస్తున్నామని, అదే విధంగా వివిధ రకాలుగా ఉన్న డిమాండ్లపై కూడా పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.